RNI Reg-No. 69176/96

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక


Published from Hyderabad and Medchal Malkajgiri

CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 302 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: శుక్రవారం 05-06-2026 పేజీలు : 12 వెల: 1-00

## సూడాన్ ప్రయాణికుడికి ఎబోలా లక్షణాలు

### తోనమే గాంధీ ఆస్పత్రికి తరలింపు



హైదరాబాద్, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి): శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. గురువారం సూడాన్ నుంచి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మహ్మద్ అనే ప్రయాణికుడికి.. ఎయిర్‌పోర్టులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించారు. ఎబోలో వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించిన వైద్య సిబ్బంది వెంటనే అప్రమత్తయ్యారు. వెంటనే అతన్ని గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. శాంపిల్స్ సేకరించి సీసీఎంబీకి పంపించినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

## 2013లోనే సునామీ వచ్చింది

### రాహుల్ గాంధీకి భాజపా కౌంటర్



న్యూఢిల్లీ, జూన్ 4 (ఆర్ఎన్ఎ): దేశంలో 'ఆర్థిక సునామీ' రాబోతోందని, కీలక వ్యవస్థల్లో అంతర్గతంగా అసంతృప్తి పెరుగుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ముమ్మందు వారు ప్రజా వ్యతిరేకతను అణచి వేయటానికి ఎమర్జెన్సీని విధించినా విధించొచ్చని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై భాజపా నుంచి తీవ్ర స్పందన వచ్చింది. ప్రజలను భయపెట్టి బతకొద్దని రాహుల్‌కు చురకలు వేసింది. ఆర్థిక సునామీ 2013లోనే వచ్చిందని, ఇప్పుడు కాదంటూ కమలం పార్టీ నేత అమిత్ మాలవీయ సుదీర్ఘ పోస్టు పెట్టారు. కాంగ్రెస్ వినాశనాన్ని సృష్టిస్తే.. భాజపా దృఢంగా ముందుకెళ్తోందన్నారు. "రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు భిన్నంగా వాస్తవ పరిస్థితి ఉంది. ఆర్థిక వ్యవస్థ బయటి నుంచి షాక్ ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ నిస్సహాయంగా లేదు. ఈ దశాబ్ద కాలంలో ఆ షాక్‌లను తట్టుకొనే వ్యవస్థలను నిర్మించాం. విద్యుత్ వినియోగం, వాహనాల విక్రయాలు పెరుగుతున్నాయి, ఈవే బిల్ జనరేషన్‌లో పెరుగుదల ఉంది. ద్రవ్యోల్బణం మిగతా 2లో..



# కొండగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

- ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ పరిశీలన
- త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

నారాయణపేట, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి): మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి మిగతా 2లో..

## ఇండియా కూటమికి బీటలు

### 8వతేదీ ఇండీ కూటమిని బహిష్కరించిన డిఎంకె

### హాజరు కాబోవడం లేదని ప్రకటన విడుదల



న్యూఢిల్లీ, జూన్ 4 (ఆర్ఎన్ఎ): అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇందులో భాగస్వామి అయిన డీఎంకే కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 8వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఇండియా కూటమి సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ పాల్గొనే ఈ భేటీకి వెళ్లే ప్రసక్తే లేదంటూ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తమకు తీవ్ర ద్రోహం చేసిందంటూ డీఎంకే సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ పార్టీ వైఖరితో డీఎంకే శ్రేణులు తీవ్ర మనస్తాపం చెందాయని వివరించింది. అందులో భాగంగా కేడర్ భావాలను మిగతా 2లో..

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

### వర్షాభావంపై సన్నద్ధం చేయండి... వ్యవసాయాధికారులకు మంత్రి తుమ్మల సూచన



హైదరాబాద్, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి): వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులను ముందుగానే సన్నద్ధం చేయాలని ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామసభల్లో రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్కువ నీటితో పంటల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు స్పష్టం చేశారు. పంట వ్యర్థాలను కాల్చడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకోసం అన్ని జిల్లాల్లో శాటిలైట్ ఆధారిత పంట వ్యర్థాల కాల్చివేతలపై పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. కొహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు చెప్పారు. రూ. 2,284.32 కోట్లతో కొహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. జూన్ 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇక మిగతా 2లో..

## ఇలా ఎంపిక చేస్తే.. అర్హులైన అభ్యర్థులకు నష్టమే: సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ, జూన్ 4 (ఆర్ఎన్ఎ): ఉద్యోగాలకు నిర్దేశించిన విద్యార్హతల కన్నా ఎక్కువ క్వాలిఫికేషన్ ఉన్నవారిని అనుమతించడం.. అర్హులైన అభ్యర్థులకు నష్టం కలిగిస్తుందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఓ బ్యాంకు అటెండెంట్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశిస్తూ మద్రాస్ హైకోర్టు గతంలో జారీ చేసిన మిగతా 2లో..

## మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

### నేటి నుంచే అమల్లోకి పెంచిన రేట్లు... రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం

### సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు కత్తెర... రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి): మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రార్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి మిగతా 2లో..

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

- ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం
- అఖిలపక్ష భేటీలో కమిటీ ఛైర్మన్ కేశవరావు




హైదరాబాద్, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల మిగతా 2లో..

## పంజాబ్‌లో సెక్యూరిటీ అలర్ట్..

### ఐదు దేవాలయాలకు బాంబు బెదిరింపులు




చండీగఢ్, జూన్ 4 (ఆర్ఎన్ఎ): పంజాబ్‌లోని ఐదు ప్రముఖ దేవాలయాలకు గురువారం బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. కొన్ని ప్రభుత్వ సంస్థల్లో కూడా పేలుళ్లు జరుపుతామని ఆ ఈమెయిల్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దాంతో అప్రమత్తమైన వారు ఆ ఆలయాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరో రెండు రోజుల్లో ఆపరేషన్ బ్లూ స్టార్‌కు 42 ఏళ్లు పూర్తికానున్న నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. అమృత్‌సర్‌లోని దుర్గియానా ఆలయం, పఠాన్‌కోట్‌లోని ముక్తేశ్వర్ ధామ్ ఆలయం, జలంధర్‌లోని దేవీ తలాబ్ మందిర్, భటిండాలోని మైసర్ ఖానా ఆలయం, పటియాలాలోని మాతాకాళీ ఆలయానికి ఈ బెదిరింపులు వచ్చాయి. ఆపరేషన్ బ్లూస్టార్ కు 42 ఏళ్ల కావొస్తుండటంతో మిగతా 2లో..

## అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

### కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు... ఆస్తి, ప్రాణనష్టంపై అందని వివరాలు

### రంగంలోకి దిగిన ఫైర్ ఇంజన్లు, పోలీసులు... అమీర్‌పేట-ఎస్సార్ నగర్ మధ్య ట్రాఫిక్ క్రమబద్దీకరణ



హైదరాబాద్, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి): హైదరాబాద్ అమీర్‌పేటలో గురువారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. శ్రీనివాసనగర్ వెస్ట్‌లో, మెట్రో పిల్లర్ నంబర్ - 1043 సమీపంలో ఉన్న కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం కారణంగా మంటలు భారీగా ఎగసిపడ్డాయి. దీంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు వేగంగా వ్యాపించకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దట్టమైన పొగ కారణంగా పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. భవనంలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు కూడా కొనసాగాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగిందనే మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయిలు

## ఇండియా కూటమికి బీటలు

గౌరవిస్తూనే ఇండియా కూటమి భేటీకి దూరంగా ఉండాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో వివరించింది. జూన్ 8వ తేదీన ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ వేదికగా ఇండియా కూటమి అత్యవసర సమావేశం జరగనుంది. ఈ కూటమి సమావేశానికి హాజరు కావాలని ఆ పార్టీ భాగస్వామ్య కూటమిల నుంచి డీఎంకేకు ఆహ్వానం అందింది. అయినప్పటికీ.. హాజరు కాకూడదని డీఎంకే అధిష్ఠానం నిర్ణయించింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించిన తీరుపై డీఎంకే శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వచ్చింది. తమ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని క్షమించేది లేదంటూ డీఎంకే ఒక ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుంచి డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా డీఎంకే గుర్తు చేసింది. నీట్, ఒకే దేశం-ఒకే సారి ఎన్నికలు, వక్ఫ్ చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో తమ పోరాటం కొనసాగుతుందని డీఎంకే వెల్లడించింది. కూటమితో భేటీకి దూరంగా ఉన్నప్పటికీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఇతర పార్టీల పోరాటాలకు మద్దతు ఇస్తామని డీఎంకే ప్రకటించింది. దీంతో డీఎంకే - కాంగ్రెస్ బంధంలో వివాదం ముదిరినట్లు అయింది. అంతేకాకుండా జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమికి డీఎంకే భారీ షాక్ ఇచ్చినట్లు అయింది.

## ఇలా ఎంపిక చేస్తే.. అర్హులైన అభ్యర్థులకు నష్టమే: సుప్రీం కోర్టు

ఉత్తర్వును రద్దు చేస్తూ.. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఆ ఉద్యోగి తాను గ్రాడ్యుయేట్ అనే విషయాన్ని దాచిపెట్టి.. ప్రత్యేకించి 10వ తరగతి వరకు అర్హత ఉన్న అభ్యర్థులకు కేటాయించిన ఉద్యోగంలో చేరారనే విషయాన్ని హైకోర్టు విస్మరించిందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆ ఉద్యోగిని తొలగిస్తూ బ్యాంకు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది. నిర్దేశించిన విద్యార్హతలకు అనుగుణంగానే అర్హులైన అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు దక్కాలని తెలిపింది."ఉద్యోగ అవకాశాలకు సంబంధించి విద్యార్హతలకు నిర్దిష్ట పరిమితి పెట్టడం వెనుక సహేతుక, న్యాయమైన కారణాలు ఉన్నాయి. ఆయా పరిస్థితుల కారణంగా ఉన్నత విద్య చదవలేని వ్యక్తులకు ఉపాధి కల్పించడం కోసం ఇలా చేశారు. అటువంటి వ్యక్తుల కోసం ప్రభుత్వం కొన్ని కేటగిరీల పోస్టులను రిజర్వ్ చేయడం సమర్థనీయమే. తద్వారా వారు.. ఎక్కువ విద్యార్హత ఉన్నవారితో పోటీ పడాల్సిన అవసరం ఉండదు. ఇటువంటి విధానాన్ని న్యాయస్థానాలు గతంలోనూ సమర్థించాయి" అని పేర్కొంది.

## 2013లోనే సునామీ వచ్చింది

అదుపులో ఉంది. ఆహారం, విదేశీ మారకద్రవ్య నిల్వలు సరిపడా ఉన్నాయి. భారత్ దృఢంగా ముందుకు వెళ్తోందనడానికి ఇవన్నీ సంకేతాలు. 2011 నుంచి 2013 మధ్యలో రూపాయి 36 శాతం కుంగింది. విదేశీ మారక నిల్వలు 294 బిలియన్ డాలర్ల నుంచి 256 బిలియన్ డాలర్లు పడిపోయాయి" "ద్రవ్యోల్బణం సంగతి సరేసరి. ఆర్థిక సునామీ అప్పుడే వచ్చింది. కాంగ్రెస్ దేశాన్ని బలహీనపరిచింది. కొవిడ్, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ముడిచమురు ధరలు, సరఫరా అంతరాయలు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వంటి షాక్‌లు తగిలినా తట్టుకొనేలా దేశాన్ని మోదీ ప్రభుత్వం బలోపేతం చేసింది. ప్రజలను భయపెట్టి బతక్కండి" అని ఎక్స్ వేదికగా మాలవీయ కౌంటర్ ఇచ్చారు.

## పంజాబ్‌లో సెక్యూరిటీ అలర్ట్..

ఇప్పటికే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు.. ఈ బెదిరింపు మెయిల్‌తో మరింత అప్రమత్తమయ్యారు. ఇప్పటికే దేవీ తలాబ్ ఆలయం వద్ద నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని వెల్లడించారు. ప్రజలను భయపెట్టే ఉద్దేశంతో చేసిన నకిలీ బెదిరింపులుగా కనిపిస్తున్నప్పటికీ.. ఎలాంటి రిస్క్ తీసుకోబోమన్నారు. 1984 జూన్‌లో ఆపరేషన్ బ్లూ స్టార్ కొనసాగింది. ప్రార్థనాలయంలో దాక్కున్న తీవ్రవాదులను పట్టుకునేందుకు భారత సైన్యం సైనిక చర్య చేపట్టింది. మేజర్ జనరల్ బ్రార్ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ 'ఆపరేషన్ బ్లూ స్టార్'.. భారత సైన్యం చేపట్టిన అతిపెద్ద సైనిక చర్యల్లో ఒకటిగా నిలిచింది. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు చేపట్టిన ఆ సైనిక చర్యలో 83 మంది భారత సైనికులు అమరులయ్యారు. వేర్పాటువాద నేత భింద్రన్ వాలేతో పాటు ఇతర వేర్పాటువాద నేతలూ హతమయ్యారు

## అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

విషయంపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా అమీర్‌పేట నుంచి ఎస్సార్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పరిసర ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఇతర మార్గాల వైపు మళ్లిస్తూ పరిస్థితిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు, వాహనదారులు అమీర్‌పేట- ఎస్సార్‌నగర్ మార్గాన్ని తాత్కాలికంగా నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర సేవల సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

వ్యవసాయశాఖకు చెందిన ఖాళీ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఈ ఆస్తుల రక్షణ కోసం ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఖాళీ స్థలాల్లో ఎ÷-లాంటేషన్ లేదా లీజు ద్వారా ఆదాయం సమీకరణ చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఫెర్టిలైజర్ యాప్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రశంసలు కురిపించిందని చెప్పారు. తెలంగాణ ఎరువుల పర్యవేక్షణ విధానం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్ అమలుకు తెలంగాణను పైలట్ రాష్ట్రంగా ఎంపిక చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. యాప్ సమర్థ అమలుకు రాష్ట్రానికి ప్రోత్సాహకాలు అందిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. రైతులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సేవలు అందించాలని వారికి మంత్రి పొంగులేటి సూచించారు.

## కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

(మొదటి పేజీ తరువాయి)

వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించిన ఇరిగేషన్ అధికారులు. ÷ూష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మక్తల్ మండలం కాట్రేవు పల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్ -1 పనులను గురువారం పరిశీలించారు. ప్యాకేజ్ -1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి



శ్రీహరి, కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, ఇరిగేషన్ కార్యదర్శి శ్రీదర్, చీఫ్ ఇంజనీరు. ఏ సత్య నారాయణ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ హెచ్.టి శ్రీధర్, ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమకారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమ కారులందరితోనూ మాట్లాడతామన్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ.. అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలిచామని పేర్కొన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామని వివరించారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. ఈ పక్రియ అమరవీరుల ద్వీపంలో ప్రారంభమవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని, వారిని గుర్తించాలని, అలాగే అందరి నుంచి సూచనలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విజ్ఞప్తులు స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఉద్యమ సమయంలో తన జీవితంలో యవ్వనం పోయిందని.. మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యమకారులు కోరుతున్నారని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. అందుకోసం ఉద్యమకారుల జేఏసీలు ఉన్నాయని.. వారిందరినీ కలుస్తామన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీల జేఏసీలు ఉన్నాయని.. వారితో కూడా సమావేశమవుతామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి జేఏసీ, యూనివర్సిటీ జేఏసీలను సంప్రదిస్తామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వెల్లడించారు. అందరి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. స్టేక్ హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడతామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని ఉద్యమకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.

## మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. భూ సేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసి అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ÷ూను వచ్చాక ఏసీబీ ట్రాప్ అయిన ÷ల్స్ అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళ్లు రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసుకొని పని చేస్తానని పేర్కొన్నారు. ÷-రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైనా తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెలించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రోక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.

## కార్మికులకు అండగా నిలిచేది బిఆర్ఎస్

### కార్మికుల సమస్యలపై సిఎంకు పట్టింపు లేదు: జలమండలి గేట్ మీటింగ్‌లో తలసాని శ్రీనివాసయాదవ్

**హైదరాబాద్, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై పోరాడేది గులాబీ జెండా మాత్రమేనని మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం ఖైరతాబాద్ జలమండలి కార్యాలయం వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఆయన హాజరై ప్రసంగించారు. వాటర్ బోర్డులో 50 సంవత్సరాల లో ఎన్నడూ లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం 650 మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వాటర్ వర్క్స్ బోర్డు లోని ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై అవగాహన ఉన్న రాంబాబు యాదవ్‌ను 6 వ తేదీన జరిగే గుర్తింపు ఎన్నికలలో గెలిపించుకోవాలని తలసాని పిలుపునిచ్చారు. మున్సిపల్ శాఖను తన వద్ద పెట్టుకున్నముఖ్యమంత్రి రెండున్నర సంవత్సరాలలో ఒక్కసారైనా సమీక్ష చేశారా?



అని తలసాని ప్రశ్నించారు. మీ సమస్యలపై ముఖ్యమంత్రికే పట్టింపు లేనప్పుడు ఆ పార్టీకి సంబంధించిన వ్యక్తిని గెలిపిస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన చేతకాక ప్రశ్నించే వారిపై ఎదురుదాడి చేస్తున్నారని, అక్రమ కేసులు పెడుతున్నారని తలసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం అవగాహన, ప్రణాళిక లేకుండా మూడు కార్పొరేషన్లుగా విభజించి ఉద్యోగులు, ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని తలసాని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ రోజు కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీటిని సరఫరా చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం త్రాగునీటిని కూడా సక్రమంగా ఇవ్వలేకపోతుందని మండిపడ్డారు. మీకు అండగా ఉండేది బీఆర్ఎస్ పార్టీ అని, మీ హక్కుల కోసం అసెంబ్లీ లోపల, బయట ప్రభుత్వాన్ని నిలదీస్తామని ప్రకటించారు. మీ కోసం గొంతుక వినిపించే గులాబీ జెండాకు మద్దతు తెలపాలని తలసాని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో బోర్డులోని అనేక సమస్యలను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. అటు సూర్యుడు ఇటు పొడిచినా మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తలసాని హామీ ఇచ్చారు.

## కేరళను తాకిని నైరుతి రుతుపవనం

**తిరువనంతపురం,జూన్4(ఆర్ఎన్ఎ):** ఇంతకాలం మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఉపశమనం కలిగించేలా చల్లని కబురు వచ్చేసింది. కేరళకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. దాంతో కేరళ తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక అక్కడ ఇనుంచి తమిళనాడు, కర్నాటక,ఆంధ్రాలకు విస్తరిస్తాయి. మరో వారంలోపే ఈ రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి నైరుతి రుతుపవనాలు కొంత ఆలస్యంగా వచ్చాయి. వాస్తవానికి మే 26వ తేదీననే నైరుతి రుతపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముందుగా అంచనా



వేసింది. కానీ, ఎల్‌నినో ప్రభావంతో ఆ అంచనాలు తలకిందుల య్యాయి. కాగా రుతుపవనాల ప్రభావంతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలప్పుళ, కొట్టాయం, ఎర్నాకుళం జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో అటు తమిళనాడులోని 15 జిల్లాల్లోనూ రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిక జారీచేసింది. ఇదిలావుంటే.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది నైరుతి రుతుపవన కాలంలో (జూన్-సెప్టెంబర్) సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. దీర్ఘకాల సగటుతో పోలిస్తే 90శాతం వర్షమే ఈ సీజన్‌లో కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నది. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఎల్‌నినో పరిస్థితులు ఆవిర్భవిస్తున్నాయని, జూన్‌లో ఇవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్‌లో మాత్రం బలంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది.

## నగరంలో వరుసగా అగ్నిప్రమాదాలు

### ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణం: తలసాని



**హైదరాబాద్, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అగ్నిప్రమాదాలను నివారించడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అమీర్ పేటలోని మైత్రివనం వద్ద అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. ప్రమాదం వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంతో నష్టపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు, కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా అగ్నిమాపక శాఖకు అవసరమైన ఆధునిక పరికరాలు అందుబాటులో కి తేవాలని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే సకాలంలో స్పందించిన అధికారులను ఆయన అభినందించారు. ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్, ప్రవీణ్ రెడ్డి, సుమిత్ సింగ్, కట్టా బలరాం, సాయి, ప్రదీప్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## టూ వీలర్ స్కిడ్..దూసుకెళ్లిన బస్సు

### ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మరణం

**హైదరాబాద్, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నగరంలో కురిసిన కొద్దిపాటి వర్షానికి రోడ్డుపై బురద చేరింది. ఇదే ఓ విద్యార్థి ప్రాణాలు పోవడానికి కారణమైంది. సికింద్రాబాద్ పరిధిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. నగరంలో కురిసిన వర్షానికి రోడ్డుపై బురద చేరింది. ఈ క్రమంలో బైకుపై వస్తున్న ఓ యువకుడు స్కిడ్ అయి.. అదే సమయంలో పక్కనే వెళ్తున్న ఆర్టీసీ బస్సు కిందికి దూసుకుపోయాడు. బస్సు అతడి పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న మార్కెట్ స్టేషన్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడు గురునానక్ కాలేజీలో బీటెక్ చదువుతున్న మదన్ మోహన్‌గా గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. మదన్ మోహన్ అకాల మరణంతో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

## పవన్ కళ్యాణ్‌పై మరోమారు ప్రకశార్ రాజ్ సెటైర్లు

### ఘాటుగా తిప్పికొట్టిన నిర్మాత బండ్ల గణేశ్

**హైదరాబాద్, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అంశంలో నటుడు ప్రకాశ్ రాజ్, నిర్మాత బండ్ల గణెళిశ్ మధ్య సోషల్ మీడియా ఎక్స్‌లో వార్ నడుస్తోంది. తెలంగాణలో జనసేన పోటీ చేస్తుందంటూ పవన్ చేసిన వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ సెటైర్ వేస్తే.. ప్రకాశ్ రాజ్‌కు బండ్ల గణెళిశ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో జనసేన పోటీపై ఎక్స్‌లో పోస్ట్ చేసిన ప్రకాశ్ రాజ్.. పవన్‌ను ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'మీరొస్తామంటే మేమొద్దంటామా.. రండి దొర. సింగిల్‌గా వస్తున్నారా.. పొత్తుతో వస్తున్నారా చెప్పి రండి' అని ప్రకాశ్ రాజ్ పోస్ట్ చేశారు. ప్రకాశ్‌రాజ్ పోస్ట్‌కు బండ్ల గణెళిశ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రతి దాంట్లో ఎందుకు వేలు పెడతావంటూ ప్రశ్నించారు. 'అసలు నువ్వెవరు.. తమిళోడివా? తెలుగోడివా? కన్నడిగుడివా? ప్రతి విషయంలో జడ్జిమెంట్ ఇవ్వడానికి నువ్వేమైనా ప్రధానివా. అందరి విషయాల్లో దూరి హీరోలా ఫీలవ్వకు. ముందు నీ అడ్రస్ నువ్వు తెలుసుకో. తర్వాత ప్రపంచాన్ని మార్చే ప్రయత్నం చేయ్' అంటూ ప్రకాశ్ రాజ్‌ను ఉద్దేశించి బండ్ల గణెళిశ్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ప్రకాశ్ రాజ్, బండ్ల గణెళిశ్ మధ్య సోషల్ మీడియా ఎక్స్ వేదికగా జరుగుతున్న వార్.. చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణలో విద్వేషాలు సృష్టించవద్దు

### ఆంధ్రా నాయకులకు గుత్తా కౌంటర్

**హైదరాబాద్, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణలో విద్వేషాలు సృష్టించవద్దని తెలంగాణ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ నాయకులకు గట్టి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరుగుతుంటే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభను నిర్వహిస్తామనడం సరైనది కాదని మీడియా చిట్‌చాట్‌లో పేర్కొన్నారు. మీడియా సమావేశంలో పవన్ కల్యాణ్ వాడిన భాష తీరు సరిగా లేదని వెల్లడించారు. అమరావతి బ్రహ్మండమైన రాజధాని అంటున్న సీఎం ,డిప్యూటీ సీఎం , మంత్రులు అమరావతిలోనే నివాసం ఉండాలని సూచించారు. తెలంగాణ కన్నా ఏపీలో ఎక్కువ సోర్స్ ఉన్నాయి. సముద్ర తీరం ఉంది. రకరకాల పోర్టులు ఉన్నాయి. ఆ నాయకులంతా ఏపీ అభివృద్ధి చూసుకోవాలి తప్ప తెలంగాణా వైపు చూడొద్దని హితవు పలికారు. తెలంగాణలో విద్వేషాలకు ప్రయత్నించవద్దని తెలిపారు. తెలంగాణ లో 75 శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిందని, ధాన్యం కొనుగోళ్లకు కేంద్రం సహకరించడం లేదని ఆరోపించారు. రైతులు పంట మార్పిడి వైపు దృష్టి సారించాలని కోరారు. రైతులు వరి , పత్తి తప్ప ఏ పంటలు పండించడం లేదని వివరించారు.

## రైతులు ఇబ్బందులను పట్టించుకోని సిఎం

### పర్యటనలతో ఒరిగేదేమీ లేదు: నిరంజన్ రెడ్డి

**వనపర్తి, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్ర రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడ్డ సమయంలో కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టుల సందర్శన పేరుతో హడావుడి చేస్తున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. సీఎం గురువారం పాలమూరు పర్యటన సందర్భంగా పలు ప్రశ్నలు సంధించారు. విపత్తుల సమయంలో రాకుండా , రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకోకుండా చేస్తున్న ఈ పర్యటనలు ఎవరికి ఉపయోగమని నిలదీశారు.

## నేటి మనదేశమ్ సంపాదకీయం


# తెలంగాణలో సెంటిమెంట్ రాజకీయం!

తెలంగాణను ముంచిన వారంతా ఇప్పుడు వీరతాళ్లు వేసుకుని..నా తెలంగాణ అంటూ ఊరేగుతున్నారు. విగ్రహాల పేరుతో కొందరు నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నారు. తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడ్డదని వాపోతున్నారు. ఇప్పుడు తెలంగాణ సెంటిమెంట్ కోసం మళ్లీ రాజకీయ రగడ మొదలయ్యింది. ఎవరికి వారు తామే తెలంగాణ భావి విధాతలమని మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్‌ను బూచిగా చూపి ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతున్నారు. నిజానికి తెలంగాణ ఏర్పడ్డ తరవాత జరిగిన ద్రోహం, అంతకుముందు ఎప్పుడూ జరగలేదు. ఉమ్మడి ఎపిలో జరగనంత దోపిడీ గత 12 ఏళ్లుగా సాగుతోంది. ఎక్కడిక్కడ భూములు దోచుకున్నారు. అప్పుల చేసి దోచుకున్నారు. తెలంగాణను అప్పుసుల కుప్పచేసి అనుభవిస్తున్నారు. ఎవరికి వారు తామే తెలంగాణను ఉద్ధరించామని చెప్పుకుంటున్నారు. నిరుద్యోగ సమస్య తీరలేదు. నీటి సమస్యలు తీరలేదు. నిధులు పారించలేదు. అంతెందుకు రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరలకు కొని సేకరణ సక్రమంగా చేయడంలో కూడా విఫలం అయ్యారు. మక్క, జొన్న, మిర్చి, పత్తి రైతులు ఏటా పడుతున్న కష్టాలను పట్టించుకోని అసమర్థులుగా మిగిలి పోయారు. ఇకపోతే తెలంగాణలో కొత్తగా ఆస్తులు సృష్టించలేదు. అయినా పాలకులుగా పనిచేసిన వారు తామే తెలంగాణను ఉద్దరించామని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ప్రజలకు పెన్షన్లు, ఇళ్లు, ఆరోగ్యశ్రీలు ఎరగా వేసి దర్జాగా దోచేస్తున్నారు. నిజానికి ఉమ్మడి ఎపి నుంచి తెలంగాణ విడివడ్డాక తెలంగాణ అభివృద్ధి చెందిందా..లేక అప్పుల పాలయ్యిందా అంటే..అప్పుల పాలయ్యిందని లెక్కలు చెబుతున్నాయి. సమయానికి జీతాలు ఇవ్వలేని వారు పాలకులు అయ్యారు. హైదరాబాద్ మీ అయ్య జాగీరా అని జనసేనాని పవన్ కళ్యాణ్ అనగానే కొందరు ఒంటి కాలిపై లేచి..అవును మా అయ్య జాగీరే అంటున్నారు. ఎందుకంటే మూడో వ్యక్తి వస్తే..దోచుకోవడానికి అవకాశం ఉండదు కనుక...ఎగిరెగిరి పడుతున్నారు. తెలంగాణ సమాజాన్ని బెదిరిస్తున్నావంటూ పవన్‌ను చీల్చి చెండాడేంత పని చేశారు. పవన్ మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలు నిజంగానే తెలంగాణలోని కొందరికి బాధ కలిగించాయి. అందులో అనుమానం లేదు. రాజకీయంగా తెలంగాణలో ఉన్న కొందరు జనసేనలోనూ ఉన్నారు. వారికి పదవులు రావాలంటే జనసేన పక్షాన పోటీ చేయాల్సిందే. రాజకీయ పార్టీ అన్న తరవాత పోటీకి సై అంటుంది. జనసేన కూడా అదే చేసింది. అయితే మిగతా ప్రాంతాలకు, తెలంగాణకు ఓ రేఖ అడ్డంగా ఉంది. అదే సెంటిమెంట్. తెలంగాణ ప్రజలను ముంచిందే సెంటిమెంట్. ఆ సెంటిమెంట్‌తోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డది. అది అడ్డం పెట్టుకునే కెసిఆర్ కుటుంబం పదేళ్లు దర్జాగా తెలంగాణలో పాగా వేసి, ఇష్టారాజ్యంగా దోచుకున్నది. పదవులు, డబ్బులు, భూములు దోచేసారు. లక్షల కోట్లు తెలంగాణ నెత్తిన అప్పులు పెట్టారు. తరవాత గత రెండేళ్లుగా కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోంది. అభివృద్ధి పేరిట ఊదరగొట్టిన కాంగ్రెస్ నేతలు పప్పు బెల్లాల్లా తెలంగాణను పంచుకుంటున్నారు. భూములు యధేచ్ఛగా అమ్మేస్తున్నారు. ఈ క్రమంలో పవన్ రాకతో మరోమారు సెటిమెంట్ రగిల్చి బాగుపడాలన్న ధోరణిలో పొన్నం ప్రభాకర్, కెటిఆర్, కవితలు తామే అసలుసిసలు తెలంగాణ వారుసులమని చెప్పుకునే ప్రయత్నంలో పడ్డారు. తెలంగాణ సమాజం అస్తిత్వ సంక్షోభంల పడుతున్నదనీ గొంతు చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఆంధ్రా ఆధిపత్యం కిందకు వెళు తోందని ప్రకటించుకున్నారు. పవన్ కళ్యాణ్ ఎంట్రీ వెనక బిజెపి, మోడీ ఉన్నారని ఆరోపిస్తున్నారు. తెలంగాణ కూడా భారతదేశంలోనే ఉందని, అందుకు బిజెపి ఎక్కడైనా పావులు కదుపుతుందని తెలుసుకోవాలి. బిజెపికి తెలంగాణ కూడా ఒక రాష్ట్రమని తెలుసు. ఇక్కడ పాగా వేయాలని ఎప్పటనుంచో కలలు కంటోంది. కనుక దాని ప్రయత్నాల్లో అది ఉంది. ఇది రాజకీయం. కెసిఆర్ కూడా భారత రాష్ట్ర సమితి అంటూ దేశాన్ని ఏలుతానని అన్ని రాష్ట్రాలు తిరిగారు. దానిని ఎవరైనా తప్పుపట్టారా అన్నది కెటిఆర్ చెప్పాలి. రాజకీయ పార్టీ పెట్టి ఇక్కడ వైఎస్ షర్మిల కూడా పాదయాత్ర చేశారు. తాను తెలంగాణ బిడ్డనని ప్రకటించుకున్నారు. అప్పుడు లేని రోషం ఇప్పుడే ఎందుకు వచ్చిందన్నది ప్రశ్న. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం స్వరాష్ట్రంలో ఆంధ్రా వలసవాదం పెరిగింది. దానికి కెసిఆర్ ఆద్యులు. ఆయనే మాకు ఆంధ్రాతో పేచీ లేదంటూ..జగన్‌ను పిలిచి భోజనం పెట్టి అలయ్ భలయ్ చేసుకున్నారు. కృష్ణా నీటిని ఎపికి దోచి పెట్టారని వస్తున్న ఆరోపణలకు కెసిఆర్ బృందం నుంచి సమాధానం లేదు. తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకుని, హైదరాబాద్ సంపదను కొల్లగొట్టడానికి వస్తున్నారని జనసేనాని పవన్ కళ్యాణ్‌ను విమర్శించే ముందు..ఇక్కడ ఎంత కొల్లగొట్టారో చెప్పాలి. ధరణి పేరుతో మోసాలు. కాళేశ్వరం పేరుతో దగా. టెలిఫోన్ ట్యాపింగ్. అస్మదీయులకు రాజ్యసభ పదవులు.. ఇలా చెప్పుకుంటూ పోతే కథలు కోకొల్లలు. ఇప్పుడు రెండేళ్ల పాలనలో మంత్రులందరిపైనా అవినీతి గుప్పు మంటోంది. అయినా ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. తెలంగాణ మేధావులు నోరు మెదపడం లేదు. కాంగ్రెస్ వచ్చాకనే స్వేచ్ఛ వచ్చిందని కోదండరామ్ సార్ అంటున్నారు. అంటే కెసిఆర్ ఉన్నంతకాలం నిరంకుశ పాలనలో మగ్గామనే అర్థం కదా. తెలంగాణ అస్తిత్వం మీద దాడిలో, మోదీ, చంద్రబాబుల ఉమ్మడి ప్రణాళిక దాగి ఉందని ఘోషిస్తున్న వారు, ఏ రకమైన దాడి జరిగిందో చెప్పాలి. ఈ గడ్డపై నివస్తిస్తూ ఇక్కడే మమేకమైన వారంతా తెలంగాణ బిడ్డలే. వాళ్ల పిల్లల భవిష్యత్తు, వారి ఉద్యోగాలు, వ్యాపారాలు అన్నీ ఈ తెలంగాణ రాష్ట్రంతోనే ముడిపడి ఉన్నాయి. రాజకీయ పార్టీలు అన్ని చోట్లా తమ అస్తిత్వం కోసం ప్రయత్నం చేస్తుంటాయి. కెసిఆర్ కుటుంబానికి చెందిన పార్టీలే తెలంగాణకు ప్రతినిధులు కాదు. తెలంగాణ కోసం కష్టపడే వారు ఎవరైనా రాజకీయలు చేసుకునే హక్కు ఉంటుంది. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పోటీ చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనిని తప్పుపట్టడానికి లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అధికారం చలాయించిన సమైక్య పాలకులు, తెలంగాణ ఏర్పాటుతో అధికారం చేపట్టిన వారు కూడా తెలంగాణను నిలువునా దోచుకున్నారు. కాబట్టి ఎవ్వరు కూడా తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడలేదు. తమ స్వార్థ రాజకీయం కోసమే పోరాడారు. ఇంకా పోరాడుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా ఇదే సెంటిమెంటుతో తమ ఉనికి కోసం కొందరు ఇప్పుడు నానా యాగీ చేస్తున్నారని గుర్తిస్తే మంచిది.

# పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారా?

### మీటింగ్‌కు అనుమతి ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి... ఇంకా సెంటిమెంట్ రాజకీయాలతో మోసం చేస్తే ఊరుకోరు

### బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు



**హైదరాబాద్,జూన్4(ఆర్ఎన్ఎ):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా ఎప్పుడు మాట్లాడలేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఆయన మీటింగ్‌కి అనుమతి ఇస్తే ఏమవుతుందని రాంచందర్ రావు ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లో రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సెంటిమెంట్‌ని మరోసారి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎంని ఎందుకు దగ్గరకు తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్ పేరుతో మళ్లీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాంచందర్ రావు ఆగ్రహించారు. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన వారితో చేతులు కలిపింది ఎవరో..? బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని శక్తులతో అధికార రాజకీయాలు చేసింది ఎవరు..? అని నిలదీశారు. తెలంగాణను తిట్టిన వారిని, ఉద్యమకారులను అవమానించిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చి పదవులు ఇచ్చింది ఎవరు..? అని ప్రశ్నించారు. తెలంగాణ పేరుతో రాజకీయాలు చేసే ముందు మీ రాజకీయ చరిత్రను ఒకసారి ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం మీద ప్రేమ ఉంటే డ్రామాలు కాదని... నిజాలు మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజలు ఇప్పుడు భావోద్వేగాలకు కాదని, మీ గతానికి కూడా లెక్క అడిగే స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్.. జనసేన సభ కోసం అనుమతి అడిగారని... ఇచ్చి ఉంటే కథ అక్కడే ముగిసేదని.. సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో కాంగ్రెస్ సర్కార్ చెప్పాలని రాంచందర్ రావు ప్రశ్నించారు. ఈ సమావేశం పెట్టుకోవడం ప్రతి ఒక్కరి ప్రజాస్వామ్య హక్కు అని చెప్పారు. దాన్ని అడ్డుకోవడమే ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. పవన్ కళ్యాణ్ అంశాన్ని బీజేపీ మీద రుద్దే ప్రయత్నం చేయడం రాజకీయ దివాళాకోరుతనమని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిస్తేనే కొందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. తెలంగాణను వ్యతిరేకించిన వారికి కేసీఆర్ హయాంలో మంత్రి పదవులు ఇచ్చారని రాంచందర్ రావు ఆగ్రహించారు. ఏపీలో బీఆర్ఎస్ ఆఫీస్ పెట్టలేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ నిధులను పంజాబ్‌లో కేసీఆర్ పంచలేదా..? అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేని పరిస్థితిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. బీజేపీ సపోర్ట్ చేయడంతోనే తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు. ఆనాడు పార్లమెంటులో తమ పార్టీ మద్దతు ప్రకటించిందని అన్నారు. సుష్మా స్వరాజ్ బేషరతుగా మద్దతు ఇస్తేనే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇస్తానని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైంది..? అని రాంచందర్ రావు ప్రశ్నించారు. 12 ఏళ్ల నుంచి నీళ్ల మీద ఒక పాలసీ కూడా ఎందుకు తేలేదని నిలదీశారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా కంటే తక్కువ వాటాను కేసీఆర్ ఒప్పుకున్నారని ప్రస్తావించారు. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాలను డీకే శివకుమార్‌కి.. రేవంత్‌రెడ్డి బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల్లోకి నెట్టారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ సూపర్ హీరో అని రాంచందర్ రావు అభివర్ణించారు. మున్ముందు బిజెపి తెలంగాణలో కీలకంగా మారుతుందన్నారు.

# ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలి

### బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి డిమాండ్



**జగిత్యాల,జూన్4(ఆర్ఎన్ఎ):** రాష్ట్ర ప్రజానికంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లేదని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆరోపించారు. వానకాలం పంట సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతున్నా గాని ప్రభుత్వానికి ముందస్తు కార్యచరణ ప్రణాళికను ఇంకా తయారు చేసుకోలేదని వెల్లడించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట రుణాలకు సంబంధించి కార్యచరణను ఇంకా రూపొందించ లేదని ఆరోపించారు. కనీసం ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా మూడు సంవత్సరాల కాలంలో ఆరు పంటలు పండాయని, ఇందులో ఎన్ని పంటలకు రైతు భరోసా కల్పించారో ఆయన ఆత్మకే తెలుసని విమర్శించారు. ధాన్యం సేకరణపై కాంగ్రెస్ , బీజేపీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతు గురించి ఆలోచించడం లేదని విమర్శించారు. పప్పు దినుసులు, నూనె గింజలు పండించాలని సలహా ఇస్తున్న ప్రభుత్వం వాటికి ఏ విధమైన ప్రోత్సాహం కల్పిస్తుందో చెప్పడం లేదని పేర్కొన్నారు. కోతుల బెడద నుంచి పంటలను కాపాడేందుకు కోతుల పునరుత్పత్తి నిలుపుదల కేంద్రాన్ని జిల్లాకు ఒకటి ఏర్పాటు చేయాలని, తక్షణమే రైతుకు సోలార్ ఫెన్సింగ్ 50 శాతం రాయితీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో యూరియా అందుబాటులో లేదని, యూరియా యాప్‌ను తొలగించి నేరుగా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# భవిష్యత్యం అవసరాలకు పెట్టుబడి

### గూగుల్ తీరును అభినందించన ఉదయ్ కోటక్

**ముంబై,జూన్4(ఆర్ఎన్ఎ):** కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు ఉదయ్ కోటక్ తాజాగా భారతీయ వ్యాపార సంస్థలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ దిగ్గజ కార్పొరేట్ సంస్థలు వేల కోట్లను ఆర్జిస్తున్నప్పటికీ సంతృప్తి చెందకుండా భవిష్యత్తుపై పెట్టుబడులు పెడుతున్న వైనాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా గూగుల్ గురించి ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ సంస్థ ఆర్థిక సామర్థ్యం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోందని అన్నారు. 'గూగుల్ వార్షిక లాభం 160 బిలియన్ డాలర్లు. గత త్రైమాసికంలో 62 బిలియన్‌లను ఆర్జించింది. సంస్థ మార్కెట్ విలువ 4.5 ట్రిలియన్‌లు. భారతీయ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్, లాభాల కంటే ఇది ఎక్కువ. ఇది భారతీయ కంపెనీలకు మేలు కొలుపు కావాలి. ప్రస్తుత పరిస్థితి ఎంత మెరుగ్గా ఉన్నప్పటికీ భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టాలి' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ పోస్టు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. కృత్రిమ మేధపై పెట్టుబడుల కోసం ఇటీవల గూగుల్ ఏకంగా 80 బిలియన్ డాలర్లను సేకరించేందుకు ప్రణాళిక ఆవిష్కరించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా సంచలనాన్ని సృష్టించింది. ప్రభుత్వాలు నిధుల సేకరణ జరిపే స్థాయిలో ఒక కార్పొరేట్ కంపెనీ దీర్ఘకాలిక వ్యూహంతో నిధులు సేకరించడంతో పెద్ద చర్చకు దారి తీసింది.

# రేవంత్ పర్యటన..ముందుస్తు అరెస్టులు


**జోగులాంబగద్వాల,జూన్4(ఆర్ఎన్ఎ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం గద్వాల జిల్లాలో పర్యటన సందర్భంగా పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు. గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హనుమంతు నాయుడును పోలీసులు అర్ధరాత్రి నుంచి హౌస్ అరెస్ట్ చేశారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, కురువపల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్‌ను అరెస్టు చేయడం పట్ల హనుమంతు నాయుడు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో పోలీస్‌ల పహారాలు, నిర్బంధాలు ఎందుకని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటూ బీరాలు పలుకుతూ ప్రతిపక్ష నాయకులపై అంక్షలు ఎందుకని నిలదీశారు. మూడు సంవత్సరాల పాలనకే ఇంత అభద్రతాభావమా.. ఇంతటి అరాచకమా? అని మండిపడ్డారు. పెండింగ్ ప్రాజెక్టులపై ప్రతిపక్ష పార్టీల సూచనలను, ప్రజల ఆలోచనలను పరిగణనలోకి తీసుకోకుండా హడావుడిగా ప్రాజెక్టుల సందర్శన చేపట్టడం విచారకరమని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండించారు.

# షార్ట్ సర్క్యూట్‌తో సెలూన్ షాప్ దగ్ధం

**నల్లగొండ,జూన్4(ఆర్ఎన్ఎ):** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సెలూన్ షాప్ దగ్ధమైన సంఘటన తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన కదునూరి హరీశ్ గ్రామ ఎక్స్ రోడ్ వద్ద సెలూన్ షాప్ నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో షాపులో మంటలు చెలరేగి షాప్ మొత్తం అగ్నికి ఆహుతి అయింది, దీంతో తనకు సుమారు లక్ష రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### నేడు విశాఖలో టిడిపి సైకిల్ రైడ్




**అమరావతి,జూన్4(ఆర్ఎన్ఎ):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహత్తర కార్యక్రమానికి టీడీపీ శ్రీకారం చుట్టనుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని సమాజానికి చాటిచెప్పేందుకు సైకిల్ యాత్ర చేపట్టనుందని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రేపు బాధ్యతగా సైకిల్ వినియోగించాలని అన్నారు. విశాఖపట్నంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైకిల్ ప్రయాణం చేయనున్నట్లు చెప్పారు. ప్రపంచం నేడు వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, తగ్గుతున్న పచ్చదనం వంటి సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. ప్రజలు కూడా సైకిల్ యాత్రలో భాగస్వాములు కావాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సైకిల్ వినియోగం వల్ల కాలుష్యం తగ్గుతుందని, ఇంధన వినియోగం తగ్గుతుందని, ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పుకొచ్చారు. చిన్న ప్రయత్నాలే పెద్ద మార్పులకు నాంది పలుకుతాయన్నారు. 'నా దేశం నా బాధ్యతలో' భాగంగా ప్రతి ఒక్కరూ ఇంధన వినియోగం తగ్గించాలన్నారు. ఇంధన సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకునే ఈసారి మహానాడును హైబ్రిడ్ విధానంలో నిర్వహించి గ్రాండ్ సక్సెస్ సాధించామని తెలిపారు. ప్రజలందరూ సైకిల్ యాత్రలో భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు 'నేను సైతం' అంటూ ముందుకు రావాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# విశాఖ వేదికగా జూలైలో ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు

### పోస్టర్ ఆవిష్కరించిన విద్యార్థి నాయకులు



**విశాఖపట్టణం,జూన్4(ఆర్ఎన్ఎ):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జాతీయ సమావేశాలు జూలై 13,14,15 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, అధ్యక్షులు రామ్మోహన్ తెలిపారు. గురువారం జగదాంబ సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ సమావేశాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఎ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్ష నిర్వహణలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంతో, పరీక్షను రద్దు చేశారని, దీంతో ఈ పరీక్షకు హాజరైన 23 లక్షల మంది అభ్యర్థులు తీవ్రమైన ఆత్మ క్షోభకు గురయ్యారని చెప్పారు. అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. కేవలం నీట్ పరీక్షలు మాత్రమే కాకుండా యుజిసి పరీక్షలు, ఆఖరికి సిబిఎస్ఎస్సి పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి ఉందన్నారు. సిబిఎస్సి పరీక్ష నిర్వహణలో విఫలం చెందిన సి బి ఎస్ సి కార్యదర్శిని తొలగించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని ఎస్ఎఫ్ఐ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు అవసరమైన పాఠ్య పుస్తకాలను కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం రూపొందించి పంపిస్తుందని చెప్పారు. వాటి పుస్తకాలలో మతాన్ని బోధించే విధంగా వీటి రూపకల్పన ఉందన్నారు. విద్యను కేంద్రీకరించడం సరికాదన్నారు. విద్య వికేంద్రీకరణ జరగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం, అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వేసవి రోజులలో కూడా రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాలలను నిర్వహించాయని, వాటిపై ఎటువంటి చర్య లేదన్నారు. ఎస్ ఎస్ సి లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నతంగా రాణించారని గొప్పలు చెప్పిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అడ్డగోలుగా ప్రైవేట్ విద్యా సంస్థలను ప్రోత్సహించడంతో, ఈ ఏడాది లక్ష మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు దూరమైనట్టు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలలో అధ్యాపకుల పోస్టులు 5 వేలు ఖాళీలు ఉన్నాయన్నారు. గీతం వంటి ప్రైవేటు విద్యాసంస్థను అధికార పార్టీ వారే నడుపుతూ, ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావాలని కోరుతూ, విద్యను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు. ఇందుకోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.సాయి తేజ, ప్రధాన కార్యదర్శి జి. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ వేడి చేసి తాగవచ్చా?



శీతాకాలం మరియు వర్షాకాలం ప్రారంభం కావడంతో, జ్వరం, జలుబు, తలనొప్పి, అనారోగ్యాలు, ఉబ్బసం మరియు తలనొప్పి వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతూనే ఉంటాయి. ఆ సందర్భాలలో నీరు ఎక్కువ దాహంతో పడుతుంది. మీరు ఎంత శుభ్రమైన నీరు తాగినా, మీరు ఎప్పటికీ సంతృప్తి చెందరు. ఆ సమయంలో మన నాలుకకు వేడి నీటిని త్రాగడం తప్ప వేరే మార్గం ఉండదు. **చల్లని, వర్షాకాలం**

చలి మరియు వర్షాకాలంలో మీరు ఎంత నీరు తాగినా, గొంతులో పొడి పెరుగుతూనే ఉంటుంది. ఇలాంటి సమయాల్లో దాహం కోసం వేడినీరు తాగుతారా? వీటికి కలుషితమైన నీరు అనుమానంతో సాధారణ నీరు తాగాలా లేక మినరల్ వాటర్ తాగాలా అనే గందరగోళం మీకు ఉంటుంది. మీరు దాని గురించి ఇక్కడ తెలుసుకోచ్చు.

**మినరల్ వాటర్ వేడి చేయవచ్చా?**

మన శరీరానికి అవసరమైన ఖనిజాలు, మినరల్ లవణాలు మరియు శుద్ధి చేసిన లవణాలతో కలిపి మినరల్ వాటర్ వేడిచేసి త్రాగితే, దానిలోని అన్ని పోషకాలు పోతాయి అని మనలో కొందరు వినే ఉంటారు. కాబట్టి నిజం ఏమిటి?

**శుద్ధి చేసిన నీరు**

సాధారణంగా మనం బయట నీరు కొని తాగుతాం. కొన్ని నిర్దిష్ట బ్రాండ్లు మినహా అన్నీ ఆర్ఒ అది శుద్ధి చేసిన నీరు. మనలో కొందరు కొన్ని వేలు ఖర్చు చేసి మన సొంత ఇళ్లలోనే ఇన్‌స్టాల్ చేసుకుంటారు. అంటే మనం తాగడానికి శుద్ధి చేసిన నీటిని ఉపయోగిస్తున్నాం. **పోషకాలు అయిపోతాయా?**

శుద్ధి చేసిన నీటిలో ఉన్న అధిక భాస్వరం లాంటి లవణాలు శుద్ధీకరణ సమయంలో విడుదలవుతాయి. అది కాకుండా ఇతర పోషకాలు విడుదల చేయబడవు. భాస్వరం ముగిసిన తర్వాత, ఇది సాధారణ తాగునీటిలా ఉంటుంది. కాబట్టి ఈ నీటిని సాధారణ నీటి మాదిరిగానే వేడి చేయవచ్చు. అందువలన పోషకాలు విడుదల చేయబడవు.

**బాక్టీరియా**

నీటిని మళ్లీ మళ్లీ వేడి చేయవచ్చా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. మీరు మళ్లీ వేడి చేసి త్రాగవచ్చు. తద్వారా నీటిలోని పోషకాలు విడుదల కావు. సాధారణంగా మనం ఒక విషయం అర్థం చేసుకోవాలి. నీరు బాహ్య మాధ్యమం లాంటిది. వేడి మరియు గాలి దానిపై పడినప్పుడు, అవి నీటిని ప్రభావితం చేయటం ప్రారంభిస్తాయి. నీటిలో గాలి మరియు వేడి బ్యాక్టీరియా ఏర్పడటం ప్రారంభిస్తుంది. ఇది సాధారణ నీరు, శుద్ధి చేసిన నీరు మరియు మినరల్ వాటర్‌కు వర్తిస్తుంది.

**ఎంత సమయంలో**

మీరు వాటర్ బాటిల్ లేదా మినరల్ వాటర్ బాటిల్ తెరిచిన తర్వాత 24 గంటల్లో వాడటం మంచిది. లేకపోతే అందులో బ్యాక్టీరియా పెరగడం ప్రారంభమవుతుంది. అందుకే మినరల్ వాటర్ బాటిల్స్ కూడా మళ్లీ తాగి విస్మరించాలని, తిరిగి వాడకూడదని వారు అంటున్నారు.

**ఎత్తైన ప్రాంతాలలో**

సాధారణంగా నీటి శుద్ధీకరణ వ్యవస్థ పాశ్చాత్య దేశాలకు మరియు మన దేశాల మధ్య చాలా తేడాలు కలిగి ఉంది. ఎత్తైన ప్రదేశాలలో, స్వచ్ఛమైన జలపాతాల నుండి నీరు శుద్ధి చేయబడి, అవసరమైన నిష్పత్తిలో సోడియం, పొటాషియం, మెగ్నీషియం మరియు కాల్షియం వంటి ఖనిజాలతో కలుపుతారు. అది నిజంగా మినరల్ వాటర్. స్వేదన మినరల్ వాటర్ తాగవద్దు. ఇటువంటి స్వేదనం అదనపు ఖనిజాలను పనికిరానిదిగా చేస్తుంది.

# జీలకర్ర నీరు - ధనియా వాటర్ బరువు తగ్గడానికి ఏది ఉత్తమమైనది?





ఊబకాయంతో బాధపడేవారు దీన్ని తగ్గించడానికి కఠినమైన ఆహారం పాటిస్తారు. కొన్నిసార్లు కఠినమైన ఆహారం విసుగును కలిగిస్తుంది. ఆ సమయంలో బరువు తగ్గడానికి మరొక మార్గం ఉంటే అది సాధారణ ఇంటి నివారణలు. సాధారణంగా ఇంటి నివారణలు ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా ఇంట్లో సులభంగా మరియు చౌకగా తయారు చేసుకోవచ్చు. తరచుగా మనం చేసే మొదటి పని ఏమిటంటే, మనం రోజూ ఎదుర్కొనే కొన్ని నొప్పులకు చేతి నివారణలు చేయడం. ఆ విభాగంలో ఇంటి నివారణలలో బరువు తగ్గడం గురించి మాట్లాడుతూ, బరువు తగ్గడానికి మీకు సహాయపడే రెండు సాధారణ నివారణలు ఉన్నాయి. అవి జీలకర్ర మరియు కొత్తిమీర. ఈ రెండూ రోజువారీ వంటలో ముఖ్యమైన అంశం. ఈ రెండు విత్తనాలు జీర్ణక్రియను మెరుగుపరచడం నుండి శరీర జీవక్రియను పెంచడం వరకు అనేక సమస్యలను పరిష్కరించగలవు. ఈ వ్యాసంలో మనం చూడబోయేది జీలకర్ర, ధనియాలు- ఈ రెండింటిలో బరువు తగ్గడానికి ఉత్తమమైన పానీయం ఏమిటో చూద్దాము.

**జీలకర్ర నీరు**

జీలకర్రను కొన్ని గంటలు నీటిలో నానబెట్టడం ద్వారా జీలకర్ర నీరు లభిస్తుంది. జీలకర్రను నీటిలో నానబెట్టినప్పుడు, ఓస్మోటిక్ ప్రక్రియ ద్వారా నీరు విత్తనాలలోకి ప్రవేశిస్తుంది. ఈ విధంగా ప్రవేశించిన తరువాత, జీలకర్ర అవసరమైన పోషకాలను నీటిలోకి విడుదల చేస్తుంది, నీరు లేత పసుపు రంగులోకి మారుతుంది.

**కేలరీలు తక్కువగా ఉంటాయి**

ఒక టీస్పూన్ జీలకర్ర కేవలం 7 కేలరీలు కలిగి ఉంటుంది. కాబట్టి మీరు జీలకర్ర నీటి ఒక గ్లాసు తాగినప్పుడు, శరీరం చాలా తక్కువ కేలరీలను మాత్రమే బర్న్ చేస్తుంది.

**అద్భుతమైన జీర్ణక్రియ**

జీలకర్ర జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు జీర్ణక్రియకు సహాయపడుతుంది. జీలకర్ర నీరు ఒకరకమైన ఎంజైమ్‌ను స్రవిస్తుంది. చక్కెరలు, కొవ్వులు మరియు కార్బోహైడ్రేట్లను విచ్ఛిన్నం చేయడానికి మరియు గౌట్ ను ఆరోగ్యంగా ఉంచడానికి ఇది సహాయపడుతుంది. ఒకరి జీర్ణవ్యవస్థ బాగా ఉంటే, బరువు బాగా తగ్గుతుందని మనందరికీ తెలుసు. ఎందుకంటే మంచి జీర్ణక్రియ శరీర జీవక్రియను పెంచుతుంది మరియు శరీర బరువును తగ్గించటానికి సహాయపడుతుంది.

**కొవ్వు కరిగిపోతుంది**

జీలకర్ర శరీరంలో కొవ్వులను కాల్చే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ విధంగా, ఈ విత్తనాలను నీటిలో నానబెట్టి త్రాగినప్పుడు, శరీరంలోని అదనపు కొవ్వులు కరిగిపోతాయి మరియు శరీరం వేగంగా బరువు తగ్గుతుంది.

**ఆకలిని నియంత్రించడం**

బరువు తగ్గాలనుకునేవారికి, వారు తమ లక్ష్యాన్ని చేరుకోలేకపోవడానికి ఒక కారణం ఏమిటంటే వారు వారి ఆకలిని నియంత్రించలేరు. అయినప్పటికీ, ఒకదాన్ని సొంతం చేసుకోవడం ఇప్పటికీ సగటు వ్యక్తికి మించినది కాదు. కానీ మీరు జీలకర్ర నీరు త్రాగినప్పుడు, ఆకలి భావన నియంత్రించబడుతుంది మరియు ఇది ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉంచుతుంది మరియు జంక్ ఫుడ్స్ తినకుండా నిరోధిస్తుంది.

**శరీరాన్ని శుభ్రపరుస్తుంది**

జీలకర్ర శరీరంలోని హానికరమైన విషాన్ని బయటకు తీయడానికి సహాయపడుతుంది మరియు శరీరం కొత్త మరియు ఆరోగ్యకరమైన కణాలను ఉత్పత్తి చేయడానికి అనుమతిస్తుంది.

**ధనియా నీరు**

కొత్తిమీర తయారు చేయడం చాలా సులభం. ఒక టీస్పూన్ ధనియాలను ఒక టంబ్లర్ నీటిలో రాత్రిపూట నానబెట్టి, మరుసటి రోజు ఉదయం నిద్రలేచిన వెంటనే ఖాళీ కడుపుతో త్రాగాలి. ప్రధానంగా నీటిలో నానబెట్టిన విత్తనాలను విసిరివేయవద్దు. మీరు వాటిని వంటలో ఉపయోగించవచ్చు.

**ధనియా వాటర్ ప్రయోజనాలు:**

**రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది**

ప్రస్తుతం మనమందరం మన రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుకోవలసి వస్తుంది. దానికి ధనియాలు చాలా సహాయపడుతుంది. కొత్తిమీరలోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ-రాడికల్స్ కార్యాచరణను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**జీర్ణక్రియకు సహాయపడుతుంది**

మంచి జీర్ణక్రియ విజయవంతమైన బరువు తగ్గించే ప్రయాణంలో మొదటి దశ. ధనియాలు జీర్ణ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు జీర్ణ సమస్యలకు చికిత్స చేయడానికి అనేక ఔషధాలలో ఉపయోగిస్తారు.

**విషాన్ని తొలగిస్తుంది**

# ఒక గంట నిద్ర తగ్గితే దాని భర్తీకి ఎన్ని రోజులు పడుతుందో తెలుసా..!

మానసిక ఒత్తిడి, పని భారం, విందులు లేదా వినోదాల కారణంగా చాలాసార్లు మనం కంటినిండా నిద్రపోలేకపోతాం. ఇది సాధారణంగా అనిపించినా, కేవలం ఒక గంట నిద్ర తక్కువైనా దాని ప్రభావం శరీరంపై తీవ్రంగా పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని అధ్యయనాల ప్రకారం, ఆ ఒక గంట నిద్రలోటును భర్తీ చేయడానికి కనీసం నాలుగు రోజుల సమయం పడుతుంది.

**నిద్ర ఎందుకు అంత ముఖ్యమంటే?**

నిద్ర కేవలం అలసటను తగ్గించే సాధనం మాత్రమే కాదు. ఇది మెదడు పనితీరు, జ్ఞాపకశక్తి, మానసిక స్థితి, రోగనిరోధక శక్తి వంటి అనేక శారీరక, మానసిక ప్రక్రియలకు అత్యవసరమని నిపుణులు చెబుతున్నారు. రాత్రి నిద్రపోతున్నప్పుడు మెదడులో రోజంతా పేరుకుపోయిన వ్యర్థాలు తొలగిపోతాయి. కేవలం ఒక గంట నిద్ర తగ్గినా ఈ ప్రక్రియలన్నీ సరిగా జరగక 'స్లీప్ డెబ్ట్' (నిద్ర బాకీ) ఏర్పడుతుంది.

**నిద్ర బాకీ తీర్చుకోవడానికి ఎంత సమయం పడుతుంది?**

ఒక రాత్రి అదనంగా ఎక్కువసేపు నిద్రపోవడం సరిపోదు. మెదడు, శరీర కణాలు సాధారణ స్థితికి రావడానికి మరియు కోల్పోయిన



విశ్రాంతి తిరిగి పొందడానికి కొన్ని రోజులు పడుతుంది. అందుకే ఒక గంట నిద్ర తక్కువైతే మరుసటి రోజు అలసట, ఏకాగ్రత లోపం, చికాకు వంటి సమస్యలు తప్పవని నిపుణులు అంటున్నారు.

నిద్ర బాకీని తగ్గించుకోవాలంటే?

ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకే సమయానికి లేవడం

వారాంతాల్లో కూడా ఈ షెడ్యూల్‌ను పాటించడం

పడకగదిని చీకటిగా, చల్లగా, నిశ్శబ్దంగా ఉంచడం

నిద్రకు ముందు ఎలక్ట్రానిక్ పరికరాలు దూరంగా ఉంచడం

మధ్యాహ్నం 20 నిమిషాల పవర్ నాప్ తీసుకోవడం

పగలు ఎక్కువసేపు నిద్రపోవడం, సాయంత్రం కునుకు తీయడం మానుకోవడం

సాయంత్రం వేళల్లో కెఫీన్, ఆల్కహాల్‌ను తగ్గించడం

నిపుణుల సలహా ప్రకారం, రోజుకు ఆరు గంటలకు తగ్గకుండా, ఎనిమిది గంటలకు మించకుండా నిద్రపోవడం ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు. సరైన నిద్ర శరీరానికి, మనసుకు సమతుల్యతను అందిస్తుంది.

# అత్యధిక కాలం ప్రధానిగా మోడీ

## నెహ్రూ రికార్డుకు మోడీ బ్రేక్



**న్యూఢిల్లీ,జూన్4(ఆర్ఎన్ఎ):** నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు. ఈ నెల 10న ఇండియాకు అత్యధిక కాలం పని చేసిన ప్రధానిగా నిలవబోతున్నారు. అది కూడా ఎన్నికల్లో గెలిచి, అత్యధిక రోజులు ప్రధానిగా కొనసాగిన జవహర్ లాల్ నెహ్రూను దాటేయబోతున్నారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ మే 13, 1952న పదవీ బాధ్యతలు చేపట్టారు. మే 27, 1964న ఆయన మరణించేవరకు ప్రధానిగానే ఉన్నారు. అలా మొత్తం 4,398 రోజులు ప్రధానిగా కొనసాగారు. ఇంతకాలం పదిలంగా ఉన్న ఈ రికార్డును మోదీ జూన్ 10న చెరిపేయబోతున్నారు. ఈ నెల 10తో మోదీ ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకుంటారు. మోదీ మొదటిసారిగా మే 26, 2014న ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆయన ప్రధానిగా కొనసాగుతున్నారు. మోదీ ఇంతకుముందు కూడా ప్రధానిగా మరో రికార్డును బద్దలుకొట్టారు. వరుసగా, అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ రికార్డును జూలై 5, 2025న దాటేశారు. ఇందిరాగాంధీ జనవరి 24, 1966న ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టి, వరుసగా 4,077 రోజులపాటు కొనసాగారు. ఆమె మార్చి 24, 1977లో వరకు ప్రధానిగా కొనసాగారు. అలా, ఇందిరా గాంధీ కంటే ఎక్కువ రోజులు వరుసగా ప్రధానిగా మోదీ కొనసాగుతున్నారు. స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో నెహ్రూ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి దేశ జనాభా దాదాపు 34 కోట్లు. కానీ, మోదీ 2014లో పదవి చేపట్టే సమయానికి దేశ జనాభా 131 కోట్లు. ప్రస్తుతం 146 కోట్లు అని అంచనా. ఇన్నేళ్లలో దేశంలో ప్రజాస్వామ్యం, రాజకీయ పార్టీల భాగస్వామ్యం కూడా పెరిగింది. దేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1951?52లో 53 రాజకీయ పార్టీలు పోటీ చేశాయి. 2014 లోక్‌సభ ఎన్నికల సమయానికి దేశంలో 464 పార్టీలు పోటీచేయగా, 2024 ఎన్నికల సమయానికి 744 పార్టీలు పోటీ చేశాయి. దేశ తొలి ఎన్నికల సమయంలో 17 కోట్ల మంది ఓటు వేయగా, 2014 నాటికి దాదాపు 84 కోట్ల మంది ఓటు వేశారు. నెహ్రూ హయాంలో కాంగ్రెస్ ఆధిపత్యమే ఎక్కువగా ఉండేది. అప్పట్లో 489 లోక్‌సభ స్థానాలుంటే అందులో 364 సీట్లు కాంగ్రెస్ దక్కించుకుంది.

# విద్యుత్ డిస్కమ్‌ను మూడు ముక్కలు

## ఆదాయ డిస్కమ్‌లను ప్రవేట్‌కు అప్పగించే కుట్ర.... బిఆర్ఎస్ సమావేశంలో మాజీమంత్రి వేముల ఆరోపణలు

**నిజామాబాద్,జూ౦4(ఆర్ఎన్ఎ):** విద్యుత్ డిస్కమ్‌ను మూడు ముక్కలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తున్న కొత్త విధానం వెనుక వేల కోట్ల కుంభకోణం దాగి ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఫ్యాక్టరీలు, కమర్షియల్, గృహ అవసరాల సంబంధించి ఆదాయం వచ్చే డిస్కమ్‌లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి వేల కోట్లు దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పథకం వేసిందని ఆరోపించారు. ఆదాయం లేని, బిల్లులు రాని రైతు వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ, లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లను కలిపి 'రైతు డిస్కాం'గా మారుస్తున్నారని తెలిపారు. నిజామాబాద్ నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, సర్ అవగాహనా, బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ.. గతంలో



కమర్షియల్, ఇండస్ట్రియల్ విభాగాల నుండి వచ్చే ఆదాయంలో నుండి ఏటా రూ.10 వేల కోట్లు ఉచిత వ్యవసాయ విద్యుత్ కోసం వాడేవారమని, ఇప్పుడు లాభాలు వచ్చేవి ప్రైవేటుకు ఇచ్చి, కరెంట్ డిపార్ట్‌మెంట్‌పై ఉన్న రూ.35,000 కోట్ల బాకీని రైతు డిస్కాంపై నెడుతున్నారని మండిపడ్డారు. దీనివల్ల భవిష్యత్తులో రైతులకు ఉచిత కరెంట్ అందకుండా చేసి, వ్యవసాయ రంగాన్ని నిలువునా ముంచేసేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని, ఈ వేల కోట్ల కుంభకోణాన్ని ప్రజలందరికీ వివరించి కాంగ్రెస్ గుట్టు రట్టు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగరంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అద్భుతమైన అభివృద్ధిని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాశనం చేస్తున్నాయని, ప్రజల కోసం ఉద్దేశించిన ప్రభుత్వ ఆస్తులను కాంగ్రెస్ పార్టీ తన సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. గతంలో బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్టీసీ చైర్మన్‌గా ఉన్న సమయంలో నిజామాబాద్ జిల్లా ప్రజల అవసరాల కోసం మెయిన్ రోడ్డుపై, రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఇరిగేషన్ ఎస్ఈ ఆఫీస్ స్థలాన్ని కొత్త బస్టాండ్ నిర్మాణం కోసం ఎంపిక చేసి ఆనాడు ఆర్టీసీ బోర్డు మీటింగ్‌లో రూ. 20 కోట్ల నిధులతో అత్యాధునిక బస్టాండ్ నిర్మించాలని ప్రతిపాదనలు కూడా ఆమోదించారు. కానీ నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, కోట్ల రూపాయల విలువైన ఆ బస్టాండ్ స్థలాన్ని ప్రజల అవసరాలకు కాకుండా, వారి సొంత కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కోసం, కమర్షియల్ కాంప్లెక్స్ (షాపింగ్ మాల్స్) నిర్మించి కిరాయిల ద్వారా డబ్బులు సంపాదించుకోవడానికి కేటాయించుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడే పవన్ కళ్యాణ్ ఇక్కడ సభల పెడుతా అనడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే బాధపడి 11 రోజులు అన్నం తినని పవన్ కళ్యాణ్ ఇవాళ మన గడ్డపైకొచ్చి పునర్నిర్మాణం గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.

# పంట వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు.... రైతులకు శాస్త్రవేత్తల సూచన

**కరీంనగర్,జూన్4(ఆర్ఎన్ఎ):** రైతులు పంట అవశేషాలను కాల్చకుండా పొలంలోనే కలిపి సేంద్రియ పదార్థంగా మార్చుకోవాలని వాటిపై రైతులు మొగ్గు చూపాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం చిగురుమామిడి మండలంలోని సుందరగిరి రైతు వేదికలో సర్పంచ్ జంగ శిరీష అధ్యక్షతన రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పంట అవశేషాలు దహనం వల్ల నేలలోని ఉపయోగకర సూక్ష్మజీవులు నశించి నేల సారం తగ్గిపోవడంతోపాటు వాతావరణ కాలుష్యం పెరుగుతుందని అన్నారు. నేల పరీక్షల ఆధారంగా మాత్రమే పంటలను రైతులు వినియోగించాలన్నారు. యూరియా అధికంగా వాడటం వల్ల ఖర్చులు పెరగడంతోపాటు భూసారం దెబ్బతింటుందని అన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు వేయాలని, సన్న రకాల వరి వంగడాల సాగుపై దృష్టి సారించాలన్నారు. జీవామృతం, ఘనజీవామృతం వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించాలని సూచించారు.

## రూ. 66 లక్షల విలువైన మొబైళ్లు బాధితులకు అందజేతన.ఎస్పీ అఖిల్ మహాజన్.




**ఆదిలాబాద్ జూన్ 04 (నేటి మన దేశమ్ ప్రతినిధి).** జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలతో వివిధ రాష్ట్రాల నుంచి రికవరీ చేసిన 330 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ గురువారం రోజు బాధ్యతలకు తిరిగి అందజేశారు.జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజు నుంచి ఇప్పటివరకు ఒక సంవత్సర కాలంలో 1500 మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టడం జరిగింది.జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న ,చోరీకి గురైనటువంటి బాధితులకు 330 మొబైల్ ఫోన్లు (దాదాపు 66 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుంచి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది.ముఖ్యంగా రాష్ట్రేతర మొబైల్ ఫోన్లు ఉత్తర భారతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు.మొబైల్ దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగిందని.ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి,ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి.గోపి కృష్ణ ,ఎంఎ రియాస్,మజీద్,త్రిశూల్,అన్వేష్,,,నవనీత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో 'రూ. 5 కే భోజనం'..

**-మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ని సన్మానించిన ఇస్కాన్ సొసైటీ**



**ఆదిలాబాద్ జూన్ 04 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** వ్యవసాయ మార్కెట్ యార్డులో జొన్న రైతుల సౌకర్యార్థం వ్యవసాయ మార్కెట్ కమిటీ సౌజన్యంతో,ఇస్కాన్ సొసైటీ సహకారంతో గత నెల 18 న ప్రారంభించిన 'రూ. 5 కే మధ్యాహ్న భోజన' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో ఈరోజు ఇస్కాన్ సొసైటీ ప్రభువు ప్రణవానంద్ దాస్ మార్కెట్ యార్డును సందర్శించి భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు.ఇస్కాన్ ద్వారా రైతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రభువుకి మార్కెట్ కమిటీ పక్షాన,రైతుల పక్షాన శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించి ఆశీర్వదించి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు,సిబ్బంది,ఇస్కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు-ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ జూన్ 04 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** అమాయక రైతులను లక్ష్యంగా చేసుకుని రుణాలు ఇప్పిస్తామని,ప్రభుత్వ సబ్సిడీలు మంజూరు చేయిస్తామని,తక్కువ ధరలకు వ్యవసాయ పరికరాలు అందిస్తామని,పంటలను అధిక ధరలకు కొనుగోలు చేస్తామని నమ్మించి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో రైతుల నుండి అందిన ఫిర్యాదుల మేరకు గత ఏడాది కాలంలో రైతులను మోసం చేసిన దళారులు,కేటుగాళ్లపై మొత్తం 25 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం రైతుల ను మోసం చేసే దళారుల పై ప్రత్యేక తనిఖీలు చేపట్టి నెల రోజులలో 20 కేసులను నమోదు చేసినట్లు తెలిపారు.రైతుల ఆర్థిక భద్రతకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ఐటీఐ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

**శామీర్‌పేట, జూన్ 04. (నేటి మనదేశమ్):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శామీర్‌పేట్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) విద్యార్థులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. శామీర్‌పేట్ అటవీ పరిధి అధికారి పి. రాధిక రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో పోటీలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# ప్రజల సంక్షేమాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, జూన్ 4, నేటి మనదేశమ్:** ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రభుత్వం చేపట్టిన గ్రామ/డివిజన్/వార్డు సభలలో భాగంగా గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామసభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి తిరుపతి, సర్పంచ్ రామ్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో ప్రత్యేక సభలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈసారి వర్షం తక్కువగా ఉన్నందున తదనుగుణంగా సాగు చేయగల పంటలను రైతులు ఎంపిక చేసుకోవాలని, ఆ దిశగా వ్యవసాయ, విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీకి సంబంధించి యాప్ లో నమోదు చేయబడిన రైతులు, పంట, సాగు వివరాలకు అనుగుణంగా విడతల వారీగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. ఒకే రకమైన పంట సాగు చేయడం వలన భూసారం తగ్గుతుందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, నానో యూరియా, డి ఎ పి, ప్రభుత్వం చేవీకరించబడిన విత్తనాలను మాత్రమే రైతులు వినియోగించాలని తెలిపారు. భూమి రకాన్ని బట్టి దాదాపు పత్తి పంట ఎకరానికి 14 నుండి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, రైతులకు మద్దతు ధర అందించడం జరుగుతుందని తెలిపారు. చిన్న, సన్న కారు రైతులు ప్రత్యామ్నాయంగా కూరగాయల పంటల సాగుపై దృష్టి సారించాలని, పంట సాగుకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధి పొందాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం ద్వారా ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదని, ఇలాగే కొనసాగించినట్లయితే వ్యాధుల నియంత్రణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతిరోజు తడి, పొడి చెత్తను సేకరించాలని, ఉపయోగపడే వ్యర్థాల ద్వారా కంపోస్టు చేసి రైతులకు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం, జనగణన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సమగ్ర సవరణ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జన గణన ప్రక్రియలో వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. విద్యావవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, ఈ విద్యా సంవత్సరం వార్షిక ఫలితాలలో దాదాపు 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. ఈ వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు కార్యాచరణతో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వైద్యం, విద్య, మహిళా రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల తహసీల్దార్ల దృష్టికి తీసుకురావచ్చని, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**మంచిర్యాల, జూన్ 4, నేటి మనదేశమ్:** జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని వేమనపల్లి మండలం గొర్లపల్లి, కొత్తపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో, దస్నాపూర్ గ్రామంలో ఐ కె పి ఆధ్వర్యంలో, నీల్వాయి గ్రామంలో డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ధాన్యం తరలింపునకు అదనపు లారీలు సమకూర్చాలని తెలిపారు. కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కొనుగోలు కేంద్రం, భీమారం మండలం అర్కపల్లి గ్రామంలో ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ను సందర్శించి కొనుగోలు, రవాణా ప్రక్రియలను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో తరలించబడిన ధాన్యాన్ని లారీల నుంచి త్వరితగతిన దిగుమతి వేగవంతం చేసి, లారీల నిల్వ సమయాన్ని తగ్గించాలని సూచించారు. అవసరమైన మేరకు లారీలను సమకూర్చే విధంగా గుత్తేదారులు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ లో సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**హుజూర్ నగర్ జూన్ 04(నేటి మన దేశం ప్రతినిధి):** అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకున్న తిలక్ నగర్ 14వ వార్డుకు చెందిన వడ్లానపు అంజమ్మ (భర్త కొండలు) కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి రూ. 60,000 మంజూరయ్యాయి.ఈ నిధికి సంబంధించిన చెక్కును హుజూర్‌నగర్ లోని రాష్ట్ర ఇరిగేషన్,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారునికి అందజేశారు. మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ ఆదేశాల మేరకు 14వ వార్డు ఇంచార్జ్,కాంటెస్ట్ కౌన్సిలర్ కోలపూడి జ్యోతి యోహాన్ ఈ చెక్కును పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా కోలపూడి యోహాన్ మాట్లాడుతూ.. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి చెక్కులు గతంలో కంటే ఎక్కువ మొత్తంలో,వేగంగా మంజూరవుతున్నాయని తెలిపారు.హుజూర్‌నగర్ పట్టణంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం,రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్,ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోందని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలు,గ్రామాలు,పట్టణాల్లో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు.?ఈ కార్యక్రమాల్లో పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు,కోళ్లపూడి కాంతయ్య, లచ్చుమల్ల సైదులు,ముప్వ బాబు తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోనే 7వ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా శామీర్‌పేట్ నిలిచింది....

**ప్రజలు, మీడియా, పోలీసు సిబ్బంది సహకారమే విజయానికి కారణం : ఎస్. శ్రీనాథ్**

**శామీర్‌పేట,జూన్ 04. (నేటి మనదేశమ్):** : ప్రజల విశ్వాసం, పోలీసు సిబ్బంది అంకితభావం, మీడియా సహకారంతో శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఈ ఘనత అందరిదేనని శామీర్‌పేట్ మాజీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) ఎస్. శ్రీనాథ్ పేర్కొన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆయన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాలు తెలిపారు.తన పదవీకాలంలో శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు ప్రజలు, ప్రజాప్రతినిధులు, సామాజిక నాయకులు, మీడియా ప్రతినిధులు అందించిన సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర హోంశాఖ (ఎంహెచ్‌ఏ) నిర్వహించిన ఉత్తమ పోలీస్ స్టేషన్ల ఎంపికలో 2025 సంవత్సరానికి శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ దేశంలో 7వ స్థానం, తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ విజయాలు ఒక్క వ్యక్తివి కావని, ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్ లక్ష్యాలతో కృషి చేసిన మొత్తం పోలీసు బృందానికి చెందుతాయని తెలిపారు. వివిధ క్రైమ్ రివ్యూ సమావేశాల్లో ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా గుర్తింపు పొందడం కూడా సహచర సిబ్బంది సమిష్టి కృషి ఫలితమేనన్నారు.శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన అధికారులు, సిబ్బంది అందరి నిబద్ధత, వృత్తి నైపుణ్యం, కష్టపడి పనిచేసే తత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. అలాగే పోలీసు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బాధ్యతాయుత పాత్ర పోషించిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో కొత్త బాధ్యతలు చేపడుతున్నప్పటికీ, శామీర్‌పేట్ ప్రజలకు సేవలందించిన మధుర జ్ఞాపకాలు ఎప్పటికీ తనతోనే ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు, మీడియా, పోలీసు సిబ్బంది అందించిన ప్రేమాభిమానాలు, ప్రోత్సాహం, సహకారాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానని ఎస్. శ్రీనాథ్ తెలిపారు. శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సాధించిన విజయాలను ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా వర్గాలకు అంకితం చేస్తున్నట్లు వెల్లడించారు.


## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎఫ్ఆర్ఓ

**రూ.80 వేల లంచం తీసుకుంటూ ఎఫ్ఆర్ఓ మొయినొద్దీన్ ఏసీబీకి చిక్కాడు.**




**జగిత్యాల/కొడిమ్యాల జూన్ 04(నేటి మన దేశమ్ ప్రతినిధి)::** జిల్లాలోని కొడిమ్యాల మండలం లోని ఫారెస్ట్ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.80 వేల లంచం తీసుకుంటుండగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మొయినొద్దీన్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఓ బాధితుడు ఏసీబీ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పక్కా ప్రణాళికతో వల వేసి ఏసీబీ అధికారులు, లంచం స్వీకరిస్తున్న సమయంలోనే అధికారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కార్యాలయంలో తనిఖీలు నిర్వహించి సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఏసీబీ అధికారులు వెల్లడించాల్సి ఉంది.

## హుజూర్‌నగర్‌లో నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి స్థల పరిశీలన



**హుజూర్ నగర్ జూన్ 04(నేటి మన దేశం ప్రతినిధి):** హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతిపాదిత నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన నిర్వహించారు.సుమారు రూ.3 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక బస్టాండ్ నిర్మాణానికి అనుమతులు లభించిన నేపథ్యంలో,తెలంగాణ ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి బస్టాండ్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించి,నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.బస్టాండ్ అభివృద్ధికి అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి,3వ వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్,14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావు, ఆర్టీసీ మేనేజర్ శ్రీనివాస్,అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, కంట్రోలర్‌తో పాటు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.


**ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**(మునుపటి పేరు: శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)**

Truhome FINANCE

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోర్ నం.5, పాత నం.11, 2వ లేన్, సెనోటాఫ్ రోడ్, ఆల్వార్పేట్, చెన్నై – 600018
హెడ్ ఆఫీస్: లెవెల్ 3, వోక్హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ C-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై – 400051 వెబ్‌సైట్: WWW.TRUHOMEFINANCE.IN

**లాంఛనప్రాయ స్వాధీనత నోటీస్**

ఈ క్రింద పేర్కొన్న ట్రూహూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) అధీకృత అధికారి గారు సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తులు పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు సదరు చట్టంలో ఇవ్వబడిన సెక్షన్ 13(12)లోని అధికారాలతో నియమం 3 సెక్యూరిటీవడ్డీ (ఎన్ఫోర్స్మెంట్) చట్టం 2002లో పేర్కొన్న నియమాలను అనుసరించి, ఈ క్రింద పట్టికలో ఉదహరించిన రుణగ్రహీతలకు రుణంతిరిగి చెల్లించుట కొరకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. ఆ తరువాత రుణగ్రహీతలు రుణం చెల్లించుటలో విఫలమైనారు, కావున రుణ గ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా సదరు (చట్టం) లోని సెక్షన్ 13(4) రూలు 8 పేర్కొన్న చట్టం ప్రకారము ఈ దిగువ ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) సంతకందారు తేది 31-05-2026న దిగువ వివరించిన తనఖా ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీన పరచుకున్నారు.
ఈ నోటీసు ద్వారా రుణగ్రహీతలకు, సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) కంపెనీ వారు స్వాధీన పరుచుకున్న దిగువ పేర్కొన్న స్థిర ఆస్తిని యేవిధమైన లావాదేవీలు చేసిన యెడల కంపెనీకి కట్టవలసిన బాకీ మరియు వడ్డీకి లోబడి ఉండును.
చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి నిర్ణీత సమయాన్ని రుణగ్రహీతల దృష్టికి తీసుకురావటమైనది.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**
1.శ్రీ జాటోతు సోమేష్, తండ్రి పేరు శ్రీ జాటోతు రవి గారు.
2.శ్రీ జాటోతు రవి, భర్త పేరు శ్రీ గోపి గారు.
నివాసం: ఇంటి నెం. 2-113, కొమ్ములవంచ గ్రామం, నర్సింహులపేట మండలం, వాటర్ ట్యాంక్ సమీపంలో, మహబూబాబాద్, వరంగల్ జిల్లా, తెలంగాణ, భారతదేశం – 506324.

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**
డిమాండ్ నోటీసు తేదీ: 15-02-2026
డిమాండ్ నోటీసు: లోన్ ఖాతా నెం. TMLHWRNG0001568 రిఫరెన్స్ క్రింద, 28-02-2026 నాటికి చెల్లించవలసిన మొత్తం రూ.897571/- (ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల డెబ్బై ఒకటి మాత్రమే).

**తనఖా ఆస్థి వివరాలు**
మహబూబాబాద్ జిల్లా, నరసింహులపేట మండలం, కొమ్ములవంచ గ్రామంలోని, ఇంటి నెం. 2-113 మరియు అసెస్మెంట్ నెం. 590 గల 312.00 చదరపు గజాల విస్తీర్ణం, 528 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన ఆస్తి యొక్క భాగం మరియు భూమికి సరిహద్దులు: తూర్పున: జతోత్తు రవి యొక్క ఖాళీ స్థలం, పశ్చిమాన: రహదారి, ఉత్తరాన: జతోత్తు రవి యొక్క ఖాళీ స్థలం, దక్షిణాన: జతోత్తు కన్నమ్మ ఇల్లు.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**
1.శ్రీమతి గొల్లపల్లి చంద్రకళ, భర్త పేరు శ్రీ గొల్లపల్లి మల్లేశం గారు.
2.శ్రీ గొల్లపల్లి మల్లేశం, తండ్రి పేరు శ్రీ గొల్లపల్లి రామయ్య గారు.
నివాసం: ఇంటి నెం. 9-2/2, మానకొండూర్, ఎస్‌బీఐ బ్యాంక్ సమీపంలో, మానకొండూర్, కరీంనగర్ జిల్లా, తెలంగాణ, భారతదేశం – 505469.

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**
డిమాండ్ నోటీసు తేదీ: 09-03-2026
డిమాండ్ నోటీసు: లోన్ ఖాతా నెం. SLPHKMNG0000759 సూచన క్రింద, 31/03/2026 నాటికి చెల్లించవలసిన మొత్తం రూ. 1224831/- (పన్నెండు లక్షల ఇరవై నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై ఒకటి మాత్రమే).

**తనఖా ఆస్థి వివరాలు**
డోర్ నెం.9-2/2 గల, 671.05.00 చదరపు అడుగుల బిల్ట్-అప్ ఏరియా, 167.22 చదరపు గజాలు (లేదా) 139.62 చదరపు మీటర్ల మొత్తం విస్తీర్ణం కలిగిన ఆర్.సి.సి నివాస గృహం, కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం, మానకొండూరు గ్రామపంచాయతీ పరిధిలోని మానకొండూరు గ్రామంలో ఉంది. సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కరీంనగర్ రూరల్ తిమ్మాపూర్. సరిహద్దులు: తూర్పు: బొల్లం శంకరయ్య ఇల్లు, పడమర: దరిపెల్లి సత్తయ్య ఇల్లు , ఉత్తరం: ప్రస్తుతం ఉన్న 10'- 0" అడుగుల వెడల్పు గల రహదారి, ప్రతిపాదిత 30'-0" అడుగుల రహదారి, దక్షిణం: ఈసుకుల్ల అంజయ్య ఇల్లు

స్థలం: మహబుబాదాద్, కరీంనగర్
తేది: 31-05-2026
సం/- అధికృత అధికారి – ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (మునుపటి పేరు శ్రిరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)



**ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**(మునుపటి పేరు: శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)**

Truhome FINANCE

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోర్ నం.5, పాత నం.11, 2వ లేన్, సెనోటాఫ్ రోడ్, ఆల్వార్పేట్, చెన్నై – 600018
హెడ్ ఆఫీస్: లెవెల్ 3, వోక్హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ C-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై – 400051 వెబ్‌సైట్: WWW.TRUHOMEFINANCE.IN

**భౌతిక స్వాధీనం నోటీసు**

ఈ , క్రింద సంతకం చేసిన వ్యక్తి ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (చెప్పబడిన చట్టం) నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నియమాలు, 2002 (చెప్పబడిన నియమాలు) యొక్క నిబంధన 3 తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు, వీటి వివరాలు క్రింద ఇవ్వబడిన పట్టికలో పేర్కొన్న డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరటమైనది
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, కింద సంతకం చేసిన అధీకృత అధికారి ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) 02-06-2026 తేదీలలో పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణం ప్రజలను ఈ ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో ఏదైనా లావాదేవీ ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క ఛార్జీకి అనగా క్రింద పేర్కొన్న మొత్తానికి వడ్డీతో సహా. లోబడి ఉంటుంది,
సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టి కి తీసుకు రావటమైనది

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**
శ్రీ రామిరెడ్డి కొండారెడ్డి, తండ్రి పేరు నరసింహారెడ్డి రామిరెడ్డి గారు
శ్రీమతి రామిరెడ్డి స్వాతి, భర్త పేరు రామిరెడ్డి కొండారెడ్డి గారు.
నివాసం: ఇంటి నెం. 13-57/1/C/1, ఆదర్శ నగర్, నందిని హై స్కూల్ సమీపంలో, భీమ్‌గల్, నిజామాబాద్, తెలంగాణ, భారతదేశం – 503307.
అలాగే మరో చిరునామా:
ఇంటి నెం. 2-111, కొత్తపల్లి (ఎన్) గ్రామం, వేపూర్ మండలం, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ – 503311.

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**
డిమాండ్ నోటీసు తేదీ: 11.10.2024
డిమాండ్ నోటీసు: లోన్ ఖాతా నెం. SLPHNZBD0000145 సూచన క్రింద, 31-10-2024 నాటికి మొత్తం రూ.2649634/- (ఇరవై ఆరు లక్షల నలభై తొమ్మిది వేల ఆరు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) చెల్లించవలసిన మొత్తం.

**ఋణ హక్కుకు భూఆస్తి వివరణ**
ప్రస్తుతం ఉన్న RCC పైకప్పు గల ఇల్లు, జి.పి నెం.(4-106/4/10) కలిగి ఉంది. మొత్తం స్థలం వైశాల్యం: 34'-6"X 30'- 4"=1046.36 చ.అ. లేదా 116.26 చ.గజాలు లేదా 97.24 మీటర్లు, మరియు RCC పైకప్పు గల నిర్మిత ప్రాంతం: 666.55 అడుగులు. ఇది నిజామాబాద్ జిల్లా, భీమ్‌గల్ మండలం, పెద్దా భీమ్‌గల్ గ్రామంలోని గ్రామ సచివాలయం, నిజామాబాద్‌లో ఉంది. సరిహద్దులు:
తూర్పు: సత్తేవ్వ ఇల్లు (ఇంటి నెం.4-106/4/13)
పడమర: ఇతరుల ఖాళీ స్థలం, ఉత్తరం: జి.పి రోడ్డు
దక్షిణం: లక్ష్మి ఇల్లు (ఇంటి నెం.4-106/4/12).

స్థలం: నిజామాబాద్ , తెలంగాణ
తేది: 02-06-2026
సం /- అధికృత అధికారి – ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (మునుపటి పేరు శ్రిరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

# సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా




## బుక్ మై షోలో గంటకు 40వేల టికెట్స్ బుక్

ప్రస్తుతం సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా కనిపిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకొని హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన విషయం తెలిసిందే. రిలీజ్‌కు ముందు నుంచే టికెట్ బుకింగ్స్‌లో జోరు చూపిన చిత్రం విడుదల అనంతరం కూడా అదే కొనసాగిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో'లో 'పెద్ది'కు గంటకు 40వేల టికెట్స్ బుక్ అవుతున్నాయి. 2023లో బుక్‌మై షో ప్రవేశపెట్టిన 'అవర్లీ ట్రెండింగ్' ఫీచర్ తర్వాత.. ఈ 40 వేల మార్క్‌ను దాటిన చిత్రాల జాబితాలో ఇప్పటివరకు మూడు సినిమాలు మాత్రమే ఉన్నాయి. కల్కి 2898 ఏడీ, సలార్, పుష్ప తర్వాత స్థానంలో 'పెద్ది' నిలిచింది. మొదటిరోజే ఈ మార్క్‌ను చేరుకొని రికార్డు సృష్టించింది. కర్ణాటకలో జరిగిన ప్రీమియర్ షోల ద్వారా 'పెద్ది' భారీ వసూళ్లను సాధించి, టాలీవుడ్‌లోని పలు అగ్రహీరోల చిత్రాల రికార్డులను తిరగరాసింది. ప్రీమియర్స్‌లో రూ.3.2 కోట్లు వసూలు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. దీంతో అక్కడ ప్రీమియర్ కలెక్షన్స్ సాధించిన మొదటి తెలుగు సినిమాగా నిలిచింది. గతంలో విడుదలైన 'ఓజీ' (రూ.2.72 కోట్లు), 'రాజా సాబ్' (రూ.2.61 కోట్లు), పుష్ప 2 (రూ.2.55 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్‌గా నిలిచాయి. ముఖ్యంగా 'చికిరి చికిరి' పాట విడుదలైన రెండు వారాలకే 10 కోట్లకు పైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే, ఈ పాట లిరిక్స్‌లో 'సరుకూ సామాన్లు' అనే పదంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో టీమ్ ఈ పదాన్ని మార్చినట్లు తెలుస్తోంది. థియేటర్‌లలో దీనికి బదులుగా 'సొగసు సింగారం' అని చేర్చారని నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ స్పోర్ట్స్ డ్రామాకు ఏఆర్ రెహమాన్ సంగీతం హైలైట్‌గా నిలిచింది

## మూవీ మసాలా.. ఎంటర్‌టైన్మెంట్ న్యూస్

### శివన్న పెద్దరికం చాలా ప్లస్ అయ్యింది



కన్నడ సీనియర్ స్టార్ హీరో శివరాజ్ కుమార్ కొన్నేళ్ల క్రితం వరకు మన ప్రేక్షకులకు అంతగా సుపరిచితం కాదు. జైలర్ 2లో ఎప్పుడైతే నరసింహ క్యారెక్టర్ పేలిందో అప్పటి నుంచి ఇక్కడా ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. అంతకు ముందే బాలకృష్ణ గౌతమీపుత్ర శాతకర్ణిలో అతిథి పాత్ర చేసిన సంగతి జనాలకు అంతగా రిజిస్టర్ కాలేదు. కారణం బుర్రకథ పాడే ఒక పాటలో నటించడం వల్ల. ఇప్పుడు పెద్దిలో శివన్న వేసిన గౌర్ నాయుడు పాత్రకు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రీ ఇంటర్వెల్ కు కాసేపు ముందు ఎంట్రీ ఇచ్చే శివరాజ్ కుమార్ కు అభిమానులు ఊహించిన దానికన్నా ఎక్కువ స్పేస్ దొరికింది. దీన్ని దర్శకుడు బుచ్చిబాబు మలచిన తీరుకి కన్నడ మీడియా నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. రామ్ చరణ్ కు కఠినమైన పరీక్షలు పెట్టడం, తన కాళ్ళు పట్టుకున్నా సరే చలించకుండా మల్లయోధులను పెద్ది మీదకు పంపించడం లాంటి సీన్లలో ఆయన పెద్దరికం, నటన రెండూ హుందాగా కుదిరాయి. చిన్న కుస్తీ ఫైట్ కూడా చేశారు. క్యాస్టింగ్ విషయంలో బుచ్చిబాబు ఎత్తుగడని మెచ్చుకోవాలి. ఎందుకంటే శివరాజ్ కుమార్ ఉండటం కర్ణాటకలో చాలా ప్లస్ అవుతోంది. ఎలా అంటే మాములుగా తెలుగు సినిమాలకు ఎక్కువ ఆదరణ ఉండేది బెంగళూరు, బళ్లారి, రాయచూర్ లాంటి కొన్ని నగరాలు, పట్టణాల్లో మాత్రమే. కింది సెంటర్లలో మన సినిమాలు ఆడాలంటే శాండల్ వుడ్ ఆర్టిస్టులు ఉండాలి. ఇప్పుడీ గౌర్ నాయుడు పుణ్యమాని టాక్ వెళ్ళిపోయి జనాలు డబ్బింగ్ వెర్షన్ చూసేలా చేస్తున్నాయి. ఈ పాత్రను శివన్న ఎంతగా ప్రేమించాడనేది షూటింగ్ కు ముందే ఇచ్చిన ఇంటర్వ్యూలలో చూడొచ్చు. బెంగళూరు ప్రెస్ మీట్ లోనూ దాన్ని బయట పెట్టారు. చెన్నైకి వచ్చి మరీ తన మద్దతు ప్రకటించారు. షూట్ వల్ల విజయవాడకు రాలేకపోయారు కానీ లేదంటే అదీ మిస్ అయ్యేది కాదు. ఇటీవలే ఒక తమిళ సినిమాలో హీరో తండ్రి పాత్రలో నటించేందుకు ఎస్ చెప్పిన శివరాజ్ కుమార్ ఇకపై బాషా భేదాలు పెట్టుకోను అంటున్నారు. లేట్ ఏజ్ లో కూడా ప్లానింగ్ అంటే ఇలా ఉండాలి.

# మూకుమ్మడిగా జాన్విపై పడిపోతున్నారు

ఈ ఏడాది ఇండియా మొత్తంలో మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో ఒకటైన 'పెద్ది' థియేటర్లలోకి దిగేసింది. అఫీషియల్ రిలీజ్ ఈ రోజే అయినా.. నిన్న రాత్రి పెయిడ్ ప్రిమియర్స్‌తోనే పెద్ది సందడి మొదలైపోయింది. సినిమా టీం చెప్పినంత గొప్పగా లేని మాట వాస్తవం. కానీ ఇది మంచి సినిమా అనడంలో సందేహం లేదు. కొన్ని కంప్లైంట్లు ఉన్నప్పటికీ.. చాలా వరకు సినిమా ప్రేక్షకులను ఎంగేజ్ చేసింది. కేవలం రామ్ చరణ్ పాత్ర, పెర్ఫామెన్స్ కోసం ఈ సినిమా చూడొచ్చనడంలో మరో మాట లేదు. చరణ్ మాత్రం తన మీద పెట్టుకున్న అంచనాలకు ఏమాత్రం తగ్గని పెర్ఫామెన్సే ఇచ్చాడు. ఈ పాత్ర మీద దర్శకుడు బుచ్చిబాబు సానా పెట్టిన శ్రద్ధ ప్రశంసనీయం. ఐతే ఒక శిఖరంలా నిలబడ్డ పెద్ది పాత్రకు సరైన జోడీని పెట్టడంలో మాత్రం బుచ్చిబాబు ఫెయిలయ్యాడు. ఒక మంచి కథ రాసి, బలమైన ఎమోషన్లతో ప్రేక్షకులను కదిలించేలా సినిమా తీసిన బుచ్చిబాబు.. హీరోయిన్ విషయంలో మాత్రం మరీ స్టీరియో టైప్‌లో ఆలోచించాడన్నది ప్రేక్షకుల కంప్లైంట్. 'చికిరి చికిరి' పాట.. ట్రైలర్ చూసినపుడే చాలామంది జాన్వి అప్పీయరెన్స్ విషయంలో పెదవి విరిచారు. అసలు ఏ ఊరిలో అయినా అమ్మాయి, అది కూడా ఎమ్మెల్యే కూతురు ఇలా ఉంటుందా అన్న ప్రశ్నలు తలెత్తాయి. ప్రోమోలతోనే ఈ పాత్ర మీద సరైన అభిప్రాయం కలగకపోగా.. సినిమా చూశాక మరింత ఫీలింగ్ మరింత నెగెటివ్‌గా మారుతుంది. ఇటు విమర్శకులు, ఇటు సామాన్య ప్రేక్షకులు అందరూ మూకుమ్మడిగా ఈ పాత్ర తీరును తప్పుబడుతున్నారు. సినిమాలో మైనస్ అని ఏకాభిప్రాయం వ్యక్తం చేస్తున్నది జాన్వి విషయంలోనే. బుచ్చిబాబు ఆ పాత్రను ప్రెజెంట్ చేసిన తీరే బాగా లేకపోగా.. జాన్వి నటన కూడా పేలవంగా ఉండడంతో అందాల విందు చేయడం తప్ప ఆమెలో ఏం టాలెంట్ ఉందనే కామెంట్లు వినిపిస్తున్నాయి.






# బిజినెస్ న్యూస్

## మారుతీ సుజుకీ నుంచి తొలి ఫ్లెక్స్ ఫ్యూయల్ కారు



చమురు దిగుమతులు తగ్గించి, ఇథనాల్ వినియోగాన్ని పెంచాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆటోమొబైల్ కంపెనీలు ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలను రూపొందిస్తున్నాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని (జూన్ 5) పురస్కరించుకుని హీరో మోటోకార్ప్ రెండు ఫ్లెక్స్ ఫ్యూయల్ మోటార్ సైకిళ్లను బుధవారం లాంచ్ చేయగా.. తాజాగా ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారు వ్యాగనార్ (ఘొస్త్రశీఅ=)ను పరిచయం చేసింది. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, హర్‌దీప్ సింగ్ పురి ఈ కారును గురువారం ఆవిష్కరించారు. భారతదేశ ఇంధనరంగంలో సరికొత్త అధ్యాయం మొదలైందని మారుతీ సుజుకీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ హిసాషీ టకేయుచి ఈసందర్భంగా పేర్కొన్నారు. క్రూడాయిల్ దిగుమతులు తగ్గించుకోవడం, కర్బన ఉద్గారాలు తగ్గించుకోవడం భారత్ ముందున్న రెండు ప్రధాన లక్ష్యాలని వివరించారు. ఈ రెండూ ఫ్లెక్స్ ఫ్యూయల్‌తో సాకారం అవుతాయన్నారు. బయో ఫ్యూయల్, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వైపు మళ్లేలా ఆటోమొబైల్ కంపెనీలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మార్గనిర్దేశం చేశారని చెప్పారు. ఫ్లెక్స్‌ఫ్యూయల్ టెక్నాలజీ వల్ల ఆటోమొబైల్‌కు మాత్రమే కాకుండా రైతులకు, ఇథనాల్ ఉత్పత్తిదారులకూ మేలు చేకూరుతుందన్నారు. ఇందులోభాగంగా మారుతీ సుజుకీ ఆ దిశగా కీలక ముందడుగు వేసిందన్నారు. ఇక ఈ కారు విషయానికొస్తే.. 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ కారు సాధారణ పెట్రోల్‌తో పాటు 85 శాతం వరకు ఇథనాల్ బ్లెండ్ చేసిన ఙు85 ఫ్యూయల్‌తోనూ నడుస్తుంది. డిజైన్ పరంగా ఙు20 మోడల్‌ను పోలి ఉంది. ధర, ఇతర వివరాలు వెల్లడించలేదు. అయితే, రూ.8.50 లక్షల వరకు ఉండొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్లెక్స్ ఫ్యూయల్ కారు లాంచ్ చేసిన నేపథ్యంలో మారుతీ సుజుకీ కంపెనీ షేర్లు రాణించాయి. ఓ దశలో 1.5 శాతం లాభంతో షేరు విలువ రూ.13,250కి పెరిగాయి. మధ్యాహ్నం 12.50 గంటల సమయానికి దాదాపు ఒక శాతం లాభంతో రూ.13,152 వద్ద ట్రేడవుతోంది.


## ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. రోజంతా మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచీలు.. స్వల్ప లాభాలతో గట్టెక్కాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు శుక్రవారం వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. డాలరుతో రూపాయి మారకం విలువ 95.84గా ఉంది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 96.61 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,469 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సెన్సెక్స్ ఉదయం 73,935.83 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,346.17) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభనష్టాల మధ్య కదలాడింది. ఇంట్రాడేలో 73,807.30 – 74,544.24 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 13.84 పాయింట్ల లాభంతో 74,360.01 వద్ద ముగిసింది. నిఫ్టీ 10.95 పాయింట్ల లాభంతో 23,416.55 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో టైటాన్, ఎటర్నల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, ఎస్బీఐ షేర్లు లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి.

## షావోమీ నుంచి మిడ్‌రేంజ్ స్మార్ట్‌ఫోన్.. 17T విశేషాలు ఇవే

చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ షావోమీ 17T స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. కెమెరా అంటే ఇష్టపడే వారి కోసం లైకా భాగస్వామ్యంతో ట్రిపుల్ కెమెరాను ఇచ్చారు. మీడియాటెక్ డైమెన్సిటీ 8500 అల్ట్రా ప్రాసెసర్, 6500పొూష్ట్ర బ్యాటరీ, 67ఔ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్టుతో మిడ్‌రేంజ్ సెగ్మెంట్‌లో వచ్చిన స్మార్ట్‌ఫోన్ విశేషాలివీ..



Xiaomi 17T ప్రత్యేకతలు..

6.59 అంగుళాల 1.5ఖ అమోలెడ్ డిస్‌ప్లేతో వస్తోంది. 120ఎఓ రిఫ్రెష్ రేటు, 3500 నిట్స్ పీక్‌బ్రైట్‌నెస్ ఉంది. మీడియాటెక్ డైమెన్సిటీ 8500 అల్ట్రా ప్రాసెసర్ ఇచ్చారు. ఆండ్రాయిడ్ 16 ఆధారిత హైపర్‌ఓఎస్ 3తో పనిచేస్తుంది. ఫోన్ వెనుక వైపు 50 ఎంపీ లైట్ ఫ్యూజియన్ 800 ప్రధాన కెమెరాం 50 ఎంపీ పెరిస్కోప్ టెలిఫొటో కెమెరాం 12 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. ముందు వైపు 32 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. బ్లూటూత్ 6.0, వైఫై 7 వంటి కనెక్టివిటీ సదుపాయాలు ఉన్నాయి. ఐపీ68 రేటింగ్ ఉంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్‌తో వస్తోంది. 6,500పొూష్ట్ర సిలికాన్ కార్బన్ బ్యాటరీ, 67ఔ ఫాస్ట్ ఛార్జింగ్ం 22.5ఔ రివర్స్ ఛార్జింగ్ సదుపాయం ఉంది.

ధర విషయానికొస్తే.. Xiaomi 17T రెండు వేరియంట్లలో లభిస్తుంది. 12GB + 256GB వేరియంట్ ధర రూ.59,999, 12GB+512GB వేరియంట్ ధర రూ.64,999గా కంపెనీ నిర్ణయించింది. జూన్ 10 నుంచి షావోమీ వెబ్‌సైట్, అమెజాన్, సంబంధిత రిటైల్ స్టోర్‌లలో ఈ స్మార్ట్‌ఫోన్లను విక్రయించనున్నారు. పరిచయ ఆఫర్ కింద హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, అమెరికన్ ఎక్స్‌ప్రెస్, ఐసీఐసీఐ బ్యాంకు కార్డు హోల్డర్స్‌కు రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. లేదా ఎక్ఛేంజ్ బోనస్ కింద రూ.5 వేల వరకు ఆఫర్ ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు హోల్డర్స్‌కు అదనంగా రూ.5 వేల వరకు క్యాష్‌బాక్‌ను కంపెనీ ఆఫర్ చేస్తోంది. 18 నెలల నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ కూడా ఉంది. ఏడాదిలోపు 60 శాతం వరకు బైబ్యాక్‌ను కూడా ఆఫర్ చేస్తోంది. నాలుగు నెలల స్పొటీఫై ప్రీమియం, మూడు నెలల యూట్యూబ్ ప్రీమియం, గూగుల్ ఏఐ ప్రో సదుపాయాలను ఉచితంగా అందిస్తోంది

## రూ.15.15 లక్షల కోట్ల ఆదాయమంటూ రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ అవకతవకలు.. సెబీ చర్యలు



బెంగళూరుకు చెందిన ప్రముఖ జ్యువెలరీ రిటైల్ సంస్థ రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్‌పై సెబీ చర్యలు చేపట్టింది. ఈ సంస్థ ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో కంపెనీ, దాని ప్రమోటర్ అయిన రాజేశ్ మెహతాను సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి తాత్కాలికంగా నిషేధించింది. దీంతో నేటి స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో ఈ కంపెనీ షేర్లు పతనమయ్యాయి. దీని షేరు విలువ 5శాతం నష్టంతో లోయర్ సర్క్యూట్‌ను తాకి రూ.103.92కు పడిపోయింది. ఈ పరిణామాల నేపథ్యంలో నేటి ట్రేడింగ్‌లో ఎల్ఐసీ (ూ×జ) షేర్లు కూడా కుంగిపోయాయి. ఒక దశలో షేరు విలువ 1శాతానికి పైగా పడిపోయింది. ఉదయం 11 గంటల సమయంలో నిఫ్టీలో ఎల్ఐసీ షేరు విలువ 0.77శాతం నష్టంతో రూ.399.80 వద్ద ట్రేడ్ అవుతోంది. రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కంపెనీలో ఎల్ఐసీ కి 10.80శాతం వాటాలు ఉండటమే ఈ నష్టాలకు కారణం. రాజేశ్ ఎక్స్‌ఫోర్ట్స్ ఏకీకృత ఆదాయంలో 97–99శాతం దాని విదేశీ అనుబంధ సంస్థల నుంచే సమకూరుతోంది. ముఖ్యంగా స్విట్జర్లాండ్ కేంద్రంగా పనిచేసే సంస్థ నుంచి ఈ ఆదాయం వచ్చినట్లు కంపెనీ పేర్కొంది. అయితే, ఆ అనుబంధ సంస్థల ఆర్థిక లావాదేవీలను మాత్రం కంపెనీ బహిర్గతం చేయలేదు. దీంతో సెబీ తనిఖీలు చేపట్టగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్విట్జర్లాండ్ సంస్థ స్టాండ్‌ఎలోన్ ఆదాయం చాలా తక్కువగా ఉండగా.. రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ మాత్రం దాన్ని పెంచి చూపించినట్లు సెబీ దర్యాప్తులో గుర్తించింది. అలా 2021–2025 ఆర్థిక సంవత్సరాల మధ్య దాదాపు రూ.15.15లక్షల కోట్ల ఆదాయం సమకూరినట్లు కంపెనీ తప్పుడు ప్రచారం చేసుకుందని సెబీ వెల్లడించింది. ఈ నేపథ్యంలో రెగ్యులేటరీ చర్యలు చేపట్టింది.

కంపెనీ స్పందన ఇదే..

సెబీ చర్యలపై రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ స్పందిస్తూ ప్రకటన విడుదల చేసింది. ఆర్థిక అవకతవకలంటూ వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చింది. తాము నివేదించిన ఆదాయ వివరాలన్నీ సరైనవేనని పేర్కొంది. కమ్యూనికేషన్ గ్యాప్, గందరగోళం వల్లే సెబీ ఈ ఆదేశాలు జారీ చేసి ఉంటుందని బీఎస్ఈ ఫైలింగ్‌లో వెల్లడించింది.

## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

**మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి**

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**కోరుట్ల,జూన్ 04(నేటి మనదేశమ్ ప్రతినిధి):**: కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.గురువారంజిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా కథలాపూర్ మండలం కలికోట గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూకొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి,డి.టి.వో సంధాని, డి.సీ. ఎస్.ఓ. జితేందర్ రెడ్డి, తహసిల్దార్ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్ళు వేగవంతం చేసి పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



**వేములవాడ, జూన్4: నేటి మన దేశమ్ ప్రతినిధి** ఆయిల్ పామ్, సన్న వడ్లను సాగు చేయడంపై రైతులు దృష్టి పెట్టాలని, లాభదాయక పంటల సాగుకు ముందుకు రావాలని, వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కోరారు.గురువారం వేములవాడ మండలం బాలా నగర్, వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్ నగర్, చందుర్తి మండలం మల్యాల, రుద్రంగి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియపై ఆరా తీశారు. రైతులతో మాట్లాడి పంట మార్పిడి, లాభదాయక పంటల సాగుకు ప్రోత్సాహం, తదితర అంశాలపై చర్చించారు. తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు అనే వివరాలను ఆరా తీశారు. తూకం వేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి తరలించి కొనుగోళ్ళు పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. రైతులు పంట మార్పిడిపై దృష్టి పెట్టి లాభదాయక పంటలను సాగు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే మొక్కలు, డ్రిప్ కు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు. సన్న వడ్లు, ఇతర ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని కోరారు. ఆయిల్ పామ్ ను సాగు చేస్తున్న రైతుల అనుభవాలను తెలుసుకుని అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు.


## మార్కెట్ పాలకవర్గం స్టడీ టూర్

**- జనతాగంజ్ మార్కెట్ యార్డు సందర్శన**



**వేములవాడ, జూన్ 04: నేటి మన దేశమ్ ప్రతినిధి** వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధి, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం గురువారం స్టడీ టూర్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని సిద్ధనూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న జనతాగంజ్ మార్కెట్ యార్డును సందర్శించింది. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో అమలు చేస్తున్న ఆధునిక సౌకర్యాలు, రైతులకు కల్పిస్తున్న సేవలు, పంటల కొనుగోలు-అమ్మకాల విధానం, నిల్వ గోదాములు, తూకం వ్యవస్థ, పారదర్శక వేలం ప్రక్రియ, డిజిటల్ లావాదేవీల నిర్వహణ తదితర అంశాలను పాలకవర్గ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు.జనతాగంజ్ మార్కెట్ యార్డు అధికారులు అక్కడ అమలులో ఉన్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, రైతు సంక్షేమ చర్యలు, మార్కెట్ నిర్వహణ విధానాలపై పాలకవర్గ సభ్యులకు వివరించారు. రైతులకు అనుకూలంగా చేపడుతున్న చర్యలు, మార్కెట్ ఆదాయ వనరుల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి అంశాలపై పరస్పర చర్చలు నిర్వహించారు.ఈ సందర్శన ద్వారా పొందిన అనుభవాలు, అవగాహనను వేములవాడ మార్కెట్ యార్డులో అమలు చేసి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో విజయవంతంగా అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయడం ద్వారా స్థానిక మార్కెట్ అభివృద్ధికి కొత్త ఆలోచనలు, కార్యాచరణ ప్రణాళికలు రూపొందించేందుకు ఈ స్టడీ టూర్ ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రో0డి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు కత్తి కనకయ్య, పాలకుర్తి పరశురాము, ఖమ్మం గణేష్, మానుపాటి పరుశురాములు, చెరుకు శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



**శంకరపట్నం మే 04 నేటి మన దేశమ్:** ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తూ విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు శ్రీలత అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మన ఊరు–మనబడి కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలోని శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు శ్రీలత ,సర్పంచ్ మల్లేష్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలతో మమేకమై గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని గ్రామంలో విద్యార్థిని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు,విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫాంలు,పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోందాన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సంక్షేమ పథకాలను తల్లిదం డ్రులు వినియోగించుకొలని మల్లేష్ సూచించారు.ఈ కార్యక్రమంలో సి ఏ శివనాధుని సువర్ణ,మహిళా సంఘం అధ్యక్షురాలు పోలోజ్ స్వరూప,అంగన్వాడీ టీచర్ పద్మ,ఆశ చలిగంటి లక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో డ్రైవింగ్‌కు బ్రేక్

**- జిల్లాలో ఒక్కరోజే 55 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు**

**- నంబర్ ప్లేట్లు తొలగించిన 24 వాహనాల గుర్తింపు**



**రాజన్న సిరిసిల్ల, జూన్ 4: నేటి మన దేశమ్ ప్రతినిధి** మద్యం సేవించి వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్లు తొలగించడం లేదా మార్ఫింగ్ చేయడం వంటి ఉల్లంఘనలపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.బుధవారం రాత్రి వరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 55 మంది వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అలాగే నంబర్ ప్లేట్లు తొలగించిన, కనిపించకుండా మార్ఫింగ్ చేసిన 24 వాహనాలను గుర్తించినట్లు తెలిపారు.జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోజువారీగా వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు భద్రతతో పాటు నేరాల నియంత్రణలో భాగంగా నంబర్ ప్లేట్ల తనిఖీలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.ప్రతి వాహనదారుడు తన వాహనానికి నంబర్ ప్లేట్ స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సరైన నంబర్ ప్లేట్లు ఉండడం వల్ల దొంగిలించబడిన వాహనాలను గుర్తించడం, నేరాలకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభమవుతుందని వివరించారు.నంబర్ ప్లేట్ లేకుండా, నంబర్ కనిపించకుండా అడ్డుపెట్టడం, సగం నంబర్లు తొలగించడం లేదా మార్ఫింగ్ చేసి వాహనాలు నడిపితే చీటింగ్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## ప్రజల ముంగిటకే పాలన

**- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**- వేములవాడలో 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' వార్డు సభలు..**



**వేములవాడ, జూన్ 4: నేటి మన దేశమ్ ప్రతినిధి** ప్రజల సమస్యలను వార్డు స్థాయిలోనే గుర్తించి తక్షణ పరిష్కారం అందించడమే 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' లక్ష్యమని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు అన్నారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 14, 15, 25వ వార్డుల్లో గురువారం నిర్వహించిన ప్రత్యేక వార్డు సభల్లో ఆయన పాల్గొని ప్రజలతో నేరుగా మమేకమయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల గడప వద్దకే పాలనను తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. వార్డుల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి** వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి కుటుంబం పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలని, దోమల నివారణ చర్యల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.

**18 ఏళ్లు నిండిన ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీర**రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తోందని తెలిపారు. గతంలో మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే పరిమితమైన ఈ పథకాన్ని విస్తరించి అర్హులైన అందరికీ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

**తడి--పొడి చెత్త వేరు చేయాలి** పట్టణ పరిశుభ్రత కోసం ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరిన చైర్మన్, చెత్తను రోడ్లపై లేదా కాలువల్లో వేయకుండా ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి స్వచ్ఛ ఆటోలకు అందించాలని సూచించారు. త్వరలో ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహించి డ్రైనేజీల శుభ్రత, బ్లీచింగ్, ఫాగింగ్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.

**ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత అవసరం**భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మించుకోవాలని చైర్మన్ సూచించారు. దీనివల్ల నీటి మట్టాలు పెరిగి భవిష్యత్తులో నీటి కొరత సమస్యను తగ్గించవచ్చని వివరించారు.

**సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి**తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాలు తదితర మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని, అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్ మధు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, ఎస్సై రామ్మోహన్, వార్డు అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు, యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి.**



**శంకరపట్నం మే 04 నేటీ మన దేశమ్:**తెలంగాణలో మార్చి 6వ తేదీ నుంచి 99 రోజుల పాటు జరుగుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం తుది దశకు చేరింది.ఈ నెల 4, 6, 8, 9, మరియు 10 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీల్లో,గ్రామ,వార్డు సభలు నిర్వహించాలని జిల్లా అధికారులు ఆదేశించారు.జిల్లాలోని శంకరపట్నం మండలంలో గురువారం తాడికల్,చింతగుట్ట,ఇప్పలపల్లి,అంబాలాపూర్,కరీంపేట ఆయా గ్రామాల సర్పంచ్ లు దుర్గం సుజాత,కర్కా చంద్రశేఖర్ రెడ్డి,బోల్లెడ్ల కమల,వడ్లకొండ వెంకటేష్,ఎగ్గని శ్రీలత అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి హాజరయ్యారు.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు,ఓటర్ల జాబితా సవరణ ,పంట మార్పిడిపై ప్రజలకు అవగాహన కల్పించారు.మండల అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా,పారదర్శకంగా సమయపాలనతో పని చేయాలని,ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరిగేలా సేవలు అందించాలని సూచించారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ సురేఖ,ఎంపీడీవో అనిత,ఎంపీఓ ప్రభాకర్,ఏపీవో శారద,ఏఈఓ హారతి,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్కరూ చేయించుకోవాలి

**కరీంనగర్ దారుస్సలాంలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పై హెల్ప్ డెస్క్ ఏర్పాటు**

**ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**

**31వ డివిజన్ ఖాన్ పురలో ఎస్ఐఆర్ పై ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**




**కరీంనగర్ జూన్ 04: నేటి మన దేశమ్ ప్రతినిధి** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్క పౌరుడు విధిగా చేయించుకోవాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని 31వ డివిజన్ పరిధిలో ఖాన్ పురలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై, ర్యాలీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. వర్షం పడుతున్నప్పటికీ కూడా లెక్కచేయకుండా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నేటి నుండి రాబోయే జూన్ 24వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను, ర్యాలీ ద్వారా, పాదయాత్రల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. దీంతోపాటు కరీంనగర్ దారుస్సలామ్ లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పాటు భూపాలపల్లి జిల్లాకు ఎస్ఐఆర్ కార్యక్రమ ఎంఐఎం పార్టీ ప్రతినిధిగా పెద్ద గురుతరమైనటువంటి బాధ్యతతో తనను నియమించిన ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పౌరుడిని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా విస్తృతంగా ఎంఐఎం పార్టీ ద్వారా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి తీరుతామన్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దుఅవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. జూన్ 14న ఆదివారం రోజున నగరంలోని గోదాం గడ్డ ప్రాంతంలో గల ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10గంటల వరకు ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ పై అవగాహన సదస్సు, ట్రైనింగ్ వర్క్ షాప్ ను నిష్ణాతులైన అబ్జర్వర్లతో సుమారు 1000మంది బిఎల్ఎ-2 వాలంటీర్లలకు ట్రైనింగ్ వర్క్ షాప్ ప్రోగ్రాం ఎంఐఎం పార్టీ ద్వారా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, డివిజన్ కమిటీ అధ్యక్షులు తాజుద్దీన్, సలీం, ప్రధాన కార్యదర్శి యూసుఫ్, నాయకులు అఫ్జల్, వలి, పాషా ఉద్దీన్, డివిజన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా.....

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత...

**ప్రకృతి తోనే పదిలం కాదంటే పతనం....**
**క్లీన్, గ్రీన్, ఎనర్జిటిక్ ఎన్విరాన్మెంట్ తోనే సుస్థిర ఆర్థిక అభివృద్ధి సాధ్యం....**
**పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెంచేందుకు ప్రతి సంవత్సరం జూన్ 5న "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" నిర్వహించడం జరుగుతుంది.**

**నేటి మన దేశమ్**



మిట్టపల్లి శ్రీనివాసరావు సీనియర్ జర్నలిస్ట్

**నేపథ్యం – ఉద్దేశాలు :**1972లో సీడంలో జరిగిన స్టాక్ హోమ్ కాన్ఫరెన్స్ ఆన్ హ్యూమన్ ఎన్విరాన్మెంట్ చర్చ సమయంలో ఐక్యరాజ్యసమితి జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం గా ప్రకటించింది. పర్యావరణం పై అవగాహన పెంచడం పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం, పర్యావరణ హితం సుస్థిర అభివృద్ధి, యువతలో ప్రకృతి సంరక్షణ పట్ల బాధ్యత పెంచడం లాంటి ప్రధాన ఉద్దేశాలతో మొదటిసారిగా 1973లో "ఓన్లీ వన్ ఎర్త్ " అనే థీమ్ తో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం జరిగింది. 2026 సంవత్సరం "వాతావరణ చర్య " (క్లైమేట్ యాక్షన్) ప్రకృతితో మన సంబంధాన్ని బలపరుచుకోవడానికి, వాతావరణ మార్పులు ఎదుర్కొనే విధంగా "ప్రకృతి రక్షణకు అనుకూలంగా జీవన శైలిని ,వ్యవస్థలను మార్చాలనే" ఇతివృత్తంతో నిర్వహించడం జరుగుతుంది.

**పర్యావరణం– మానవ మనుగడ :**మన చుట్టూ ఉన్న పరిసరాలు అన్నింటిని కలిపి పర్యావరణం అంటాము. మనిషి పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం మరియు నివాసంతో పాటు ,సమస్త జీవకోటి మొక్కలు జంతువులు పక్షులు, క్రిములు కీటకాలు , సంరక్షణకు మనుగడకు, అభివృద్ధికి అవసరమైన జీవ, నిర్జీవ వనరులు, వాతావరణం సమస్తము పర్యావరణంలో అంతర్భాగాలు. జీవ వైవిధ్య జీవనాధారము, మనుగడకు, అభివృద్ధికి పర్యావరణ సమతుల్యం కీలకం. పర్యావరణం దెబ్బతింటే, మానవ మనుగడ ప్రమాదం లో ఉన్నట్టే.

**పర్యావరణం సవాళ్లు – ప్రభావం :**పర్యావరణం లోని అంశాలు అసమతౌల్య స్థితికి చేరడం పెద్ద సవాలు. ఆధునిక కాలంలో పెరుగుతున్న జనాభా, పారిశ్రామికీకరణ, యాంత్రీకృత జీవన విధానం, రసాయనక పదార్థాల వాడకం, వ్యర్థాలు పెరిగిపోవడం, అడవుల నరికివేత, చెట్లను నరికి వేసి, అవసరానికి మించి వెంచర్లు ఏర్పాటు చేయడం, వ్యసనంగా సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడటం, 80% పైగా శిలాజ ఇంధన వినియోగంపై ఆధారపడటం, కాంక్రీట్ వినియోగం విపరీతంగా పెరిగిపోవడం తదితర కారణాల ప్రభావం వలన, ఫలితంగా.... గా లి, నీరు, భూసారం , వాతావరణం కలుషితమవుతున్నా యి. పకృతి వనరుల కాలుష్యం వినాశనం వలన అసమతౌల్య పరిస్థితులు ఏర్పడి, భూమి ఉష్ణోగ్రత వేడి పెరుగుతున్నది, వాతావరణం మార్పులు, ప్రకృతి విపత్తులు, ఆమ్ల వర్షాలు, అనావృష్టి అతివృష్టి కరువు, వరదలు, జీవ వైవిధ్యం తో పాటు ఆర్థిక నష్టం , గ్లోబల్ వార్మింగ్ , అనేక ఆరోగ్య సమస్యలు శ్వాసకోశ, దీర్ఘకాలిక, చర్మవ్యాధులు, కలరా, టైఫాయిడ్ ,డయేరియా, క్యాన్సర్ రోగాలు పెరుగుతున్నాయి. ప్రకృతి సౌందర్యం దెబ్బతినడంతో శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు పెరిగి మనుషులతో పాటు జీవకోటి మనుగడకే పెను ప్రమాదం, సవాలు గా మారుతున్నది.

**పర్యావరణ పరిరక్షణ – మనందరి బాధ్యత:**ప్రకృతితో కలిసి జీవిస్తే పదిలంగా ఉంటాము ,లేదంటే పతనం తప్పదు. భావితరాలకు "క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జిటిక్ ఎన్విరాన్మెంట " ను అందించాలంటే తక్షణమే జీవనశైలిని పర్యావరణహితంగా మార్చుకోవాలి.సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తి వినియోగాన్ని నిషేధించాలి. శుభకార్యాల సందర్భంలో ప్లాస్టిక్ కవర్లు ప్లేట్లు గ్లాసులు కప్పులు బాటిళు వాడకుండా ప్రత్యామ్నాయలుగా కాగితం వస్త్రం యూత్ " ఆగ్రో బేస్డ్ ఉత్పత్తులు" వినియోగాన్ని ప్రోత్సహించాలి. పచ్చదనం పెంపుదలపై దృష్టి పెట్టి "ఇల్లు, గుడి, బడి , సంస్థ" ఖాళీ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాలలో నేటి విద్యార్థులు, యువతతో మొక్కలు నాటించడం, పెంచడం, సంరక్షణ బాధ్యతలను వ్యక్తిగతంగా సామాజికంగా ప్రభుత్వ సంస్థల స్థాయిలో జరగాలి. అడవుల నరికే వేయడం ఆపాలి. ఖాళీ ప్రదేశాలలో చెట్లను పెంచి "అటవీ కరణ " జరగాలి. పెట్రోలు డీజిల్ సహజవాయువు ప్రత్యామ్నాయాలుగా శిలాజితర పునరుత్పాదక ఇంధనం "హరిత నందనం " సౌర శక్తి, పవనశక్తి జల విద్యుత్, బయోమాస్ ఉత్పత్తి వినియోగాన్ని ప్రోత్సహించాలి. ఇందన వనరు లను పొదుపుగా వాడాలి. విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలి ఎల్ఈడి బల్బులు, ఎనర్జీ సేవింగ్ పరికరాలు వినియోగం పెరగాలి. పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ వినియోగం పెంచాలి. నడక ,సైకిలు వాడాలి. ఎలక్ట్రిక్ వాహనాలను ఉపయోగించాలి. "రెడ్యూస్, రియూస్ ,రీసైకిల్" పద్ధతిలో వ్యర్థాలను సమర్థంగా "వేస్ట్ టు వెల్త్ " నిర్వహణ చేయాలి. అనవసర అత్యధిక వినియోగాన్ని తగ్గించే విధంగా జీవనశైలి ఉండాలి. విద్యాసంస్థలలో బాల్యం నుండే పిల్లలకు పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం, పుట్టినరోజు వేడుకల సందర్భంగా " ఈచ్ వన్ ప్లాంట్ వన్ " విధానం అలవర్చుకోవడం తో పాటు వనరులను పొదుపుగా వాడటం పట్ల అవగాహన పెంచాలి. వ్యక్తిగతంగా సమాజంగా ప్రభుత్వాల స్థాయిలలో మన పర్యావరణం పట్ల పరిరక్షణ మన బాధ్యతగా జీవనశైలిగా మార్చుకొని జీవించినప్పుడే భావితరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యమైన హరిత పర్యావరణం తో కూడిన సుస్థిరమైన అభివృద్ధిని అందించగలము.

## వైభవంగా శ్రీ కనకమహాలక్ష్మి జాతర



**యలమంచిలి, జూన్ 04 నేటి మనదేశమ్ :** యలమంచిలి మండలం, పద్మ నాభరాజుపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాన్ని గ్రామస్తులు గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్థానికులతో పాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి కనక మహాలక్ష్మి అమ్మ వారికి పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయా నికి వచ్చిన భక్తు లకు కమిటీ సభ్యు లకు ప్రసాదం, మజ్జిగ వితరణ చేప్టారు. మధ్యాహ్నం నుంచి ఆల యం వద్ద అన్నసమారాధన కార్య క్రమాన్ని ఏర్పాటు చేసి అరటి ఆకులో సంప్రదాయంగా భక్తులకు భోజనం వడ్డించారు. వందలాది మంది భక్తులు తరలివచ్చి భక్తీ శ్రద్దలతో అన్న ప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అరటిఆకు భోజనం విధానం వచ్చిన భక్తులను ఆకట్టుకుంది. భక్తుల తాకిడితో ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్య క్రమంలో జెర్రిపోతుల వెంకటరావు (సీనియర్ జర్నలిస్ట్), జెర్రిపోతుల గోపి (సీనియర్ జర్నలిస్ట్), జెర్రిపోతుల నానాజీ కమిటీ సభ్యులు యడ్ల వరప్రసాద్, మొగిలి వంశీ, యంబోలు వినోద్, మారిశెట్టి అప్పల నాయుడు, తురకల పాటి లక్ష్మణ, జెర్రి పోతుల సాయి, యడ్ల కనకరావు, కె.కళ్యాణ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్-2026 ప్రక్రియలో సిబ్బందికి ప్రత్యేక శిక్షణ చేపట్టాలి

### – జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం జూన్ 04 నేటి మనదేశమ్ :** ఎస్.ఐ.ఆర్–2026 కార్య క్రమాన్ని సమర్థ వంతంగా అమలు చేయడానికి సంబంధిత సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు పకడ్బం దీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) – 2026 పై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు ఇచ్చిన సూచనలను జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఈఆర్ఓలు, ఏఈఆ ర్ఓలు, బిఎల్ఓ లకు సమగ్రంగా శిక్షణ ఇచ్చి, క్షేత్రస్థాయిలో ఎటువంటి పొరపాట్లు జరగ కుండా చూడాలని సూచించారు. ఓటర్ల వివరాల మ్యాపింగ్ ప్రక్రియలో అసాధార ణతలు, డూప్లికేషన్లు లేదా ఇతర సాంకేతిక లోపాలు గుర్తిస్తే వెంటనే సరిచేసే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దశను జాగ్రత్తగా పరిశీలిస్తూ సమ న్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో ఎస్.ఐ.ఆర్–2026 కార్యక్రమాన్ని నిర్దేశిత గడువుల్లో పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.

## సైకిల్ తొక్కడం ఆరోగ్యానికి ఎంతో మేలు

**అంబాజీపేట, జూన్ 04 నేటి మనదేశమ్ :** ప్రతి రోజూ సైకిల్ తొక్కడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, అంతే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు తెలిపారు. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో కోనసీమ జిల్లాలో ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబాజీపేటలో బుధవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఎంపిపితో పాటూ స్టేట్ డైరెక్టర్లు బొంతు పెదబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. టిడిపి సీనియర్ నాయకులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు మాట్లాడుతూ యువత శారీరక దఢత్వం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

## పెద్దపులిని పట్టుకునేందుకు 19 రెస్క్యూ బృందాలు



**దేవీపట్నం, జూన్ 04 నేటి మనదేశమ్ :** పోలవరం జిల్లా దేవీపట్నం మండలం గంగంపాలెం పరిసర గ్రామాల్లో పెద్దపులి సంచారంతో గిరిజనులు భయాందోళనకు గురవుతున్నారు. బుధవారం రాత్రి గంగంపాలెంలో పెద్దపులి దాడి చేయడంతో పశువులు, దూడలు చెల్లాచెదురై అడవిలోకి పారిపోయాయి. గురువారం తెల్లవారుజామున పశువుల మందపై దాడి చేసిన పులి 12 ఆవు దూడలు, ఒక గేదె దూడను చంపేసినట్లు డీఎఫ్‌వో రామచంద్రరావు ధ్రువీకరించారు. మరో దూడను అడవిలోకి లాక్కెళ్లిందన్నారు. దీంతో తమ జీవనాధారమైన పశువులను కోల్పోతున్నామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పులిని పట్టుకునేం దుకు 19 రెస్క్యూ బృందాలు పని చేస్తున్నా యని డీఎఫ్‌వో తెలిపారు. ప్రస్తుతం 7 బృందాలు రంగంలోకి దిగాయన్నారు. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ నాగేశ్వరరావు, రాజ మహేంద్రవరం సీసీఎఫ్ డా. జ్యోతి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతి చెందిన పశు వులకు పరిహారం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. హనుమాన్ ట్రాకింగ్ బృందాలు కూడా పులి జాడను గుర్తించేందుకు యత్నిస్తున్నాయి. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం



**తిరుమల జూన్ 04 నేటి మనదేశమ్ :** తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టులకు భారీ విరాళం అందింది. బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ తన మనవరాలు కుప్పాల దర్శన పేరిట ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం అందజేశారు. ఈ విరాళం డీడీని తిరుమల అదనపు ఈవో సీహెచ్ వెంకయ్యచౌదరికి ఆయన ఛాంబర్‌లో దాత కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబసభ్యులు అందజేశారు.

## అటవీ భూముల్ని గుర్తించి ఈ నెల 9 లోపల నివేదికను పంపాలి

### సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్



**విజయనగరం, జూన్ 04 నేటి మనదేశమ్ :**
జిల్లాలోనున్న అటవీ భూములను గుర్తించి నివేదికలు ఇవ్వాలని ఆర్.డి.ఓ లకు జే.సి సేదు మాధవన్ ఆదేశించారు. ఈ నెల 9 లోపల సి.సి.ఎల్. ఏ కు నివేదిక పంపవలసి ఉందని అన్నారు. బుధవారం జేసి ఆర్.డి.ఓ లతో వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీ భూములు, కొండ పోరంబోకు, ఉద్యాన వనాలు, అడవిలా కనపడే ప్రాంతాలు, నదీపరివాహక ప్రాంతాల్లో నున్న అటవీ భూముల్ని గుర్తించాలని, వెంటనే తహశీల్దార్లు ఈ నివేదికలను పంపాలని సూచించారు. పర్యావరణం పై సుప్రీం కోర్టు డైరెక్షన్ ఇచ్చినందున అటవీ భూముల వివరాలను ప్రభుత్వానికి పంపాలని తెలిపారు. ఈ సమావేశం లో జేసి తో పాటు జిల్లా అటవీ అధికారి సోమ సుందర్ , వెబెక్స్ ద్వారా ఆర్.డి.ఓ లు సుధాసాగర్, సుధారాణి, రాంమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో 16 తులాల బంగారం, వెండి చోరీ



**గన్నవరం జూన్ 04 నేటి మనదేశమ్ :** కృష్ణా జిల్లా గన్నవరం మండలం మెట్ల పల్లి గ్రామంలో వీరంకి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఇంట్లో భారీ చోరీ జరిగింది. రూ.20 లక్షలు విలువ చేసే 16 తులాల బంగారం, వెండి ఆభరణాలను దుండగులు ఎత్తుకెళ్లారు. గురువారం మధ్యాహ్నం వీరంకి వెంక టేశ్వర రావు తన భార్యతో కలిసి మైలవరంలోని తన బంధువుల ఇంటికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమ యంలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్కూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాలువ పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తిచేయాలి: ఎమ్మెల్యే



**నాగులుప్పలపాడు జూన్ 04 నేటి మన దేశమ్ :** జల ధార– జల హారతి కార్య క్రమంలో భాగంగా నాగులు ప్పలపాడు మండలం చీర్వా నుప్పలపాడు గ్రామంలో పంట కాలువల మరమ్మతు పనులను ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ పి.రాజా బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపు, గట్ల బలోపేతం, నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న అడ్డంకుల తొలగింపు వంటి పనులను చేపడతామన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కాలువ పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ పనుల ద్వారా సాగునీరు చివరి ఆయకట్టు వరకు చేరుతోందని తెలిపారు.

## ఎస్పీ బాలుకు నృత్య నీరాజనాలు

**ఇచ్ఛాపురం జూన్ 04 నేటి మనదేశమ్ :** గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా ఇచ్ఛాపురం శ్రీవెంకటేశ్వర డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీలో చిన్నారులు వినూత్నంగా నివాళులు అర్పించారు. అకాడమీ అధ్యక్షుడు చిన్నా గురుస్వామి ఆధ్వర్యంలో బాలు చిత్రపటానికి పూల మాలలు వేసి, జ్యోతిని వెలిగించారు. అనంతరం చిన్నారులు నృత్యాలతో నీరాజనాలు అర్పించారు.

## మురికికాల్వల్లో మంచినీటి బోర్లా?..

### డ్రైనేజీ నిర్వహణపై గంటా ఫైర్



**భీమునిపట్నం, జూన్ 04 నేటి మనదేశమ్ :** మురికికాల్వల్లో బోర్లు తవ్వి నీరు విని యోగిస్తున్న వారికి భారీ జరిమానాలు విధిం చాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. కలుషితమైన నీటి వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలకు ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. తగరపువలసలో తీవ్రంగా ఉన్న డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యలను గురువారం ఆయన పరిశీలించారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీలో సాఫీగా ప్రవహించాల్సిన మురుగు నీటికి అడ్డంగా ఉన్న బోర్లు, మోటార్లు చూసి ఫైర్ అయ్యారు. పాతికేళ్లుగా ఈ బోర్లు వాడకంలో ఉన్నాయని తెలుసుకున్న ఎమ్మెల్యే.. అధికారుల తీరు పట్ల అసహనాన్ని వ్యక్తం చేశారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలకు జోనల్ కమిషనర్ ఎం.విజయ్ కుమార్‌ను ఆదేశించారు. మెయిన్ రోడ్డుపై వ్యాపారాల కారణంగా తగరపువలస జంక్షన్‌లో నెల కొంటున్న ట్రాఫిక్ జామ్ అంశాన్ని తీవ్రంగా పరిగణించాలని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు వచ్చే నెల నుంచి అందు బాటులోకి రానున్న నేపథ్యంలో భీమిలి – తగరపువలస రోడ్డు కీలకం కానుందని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన మొదలు పెట్టాలన్నారు.

అలాగే భీమిలి మెయిన్ రోడ్డు, నరసింహస్వామి ఆలయం రోడ్డు, బీచ్ రోడ్డు, గంట స్తంభం – బీచ్ రోడ్డు విస్తరణ ప్రతి పాదనలు తక్షణమే కార్యరూపంలోకి తీసుకు రావాలని చెప్పారు. భీమిలి అభివృద్ధి కోసం మంత్రి పి.నారాయణ, కమిషనర్ కేతన్ గార్గ్‌లతో క్షేత్రస్థాయిలో పర్యటిస్తామని వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము**




**జగిత్యాల, మేడ్‌పల్లి జూన్ 4 (నేటి మన దేశమ్ ప్రతినిధి)**::ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని వారి సేవల ద్వారానే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా అందుతుందని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అన్నారు.గురువారం జిల్లాలోని భీమారం మండలలోని రంగాపూర్ లో ఈనెల 03 నుండి 18 వరకు జరుగుచున్న జయశంకర్ బడిబాట ర్యాలీలో ఆయన పాల్గొని అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలతో జరిగిన సమావేశంలో జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతో పాటు సంస్కారం నేర్పబడుతుందని వారన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తో పాటు ఈ విద్యా సంవత్సరం ఉదయం అల్పాహారం అందించడం జరుగుతుందని అదేవిధంగా 9 రకాల వస్తువులతో కూడిన కిట్లు కూడా అందించబడతాయని జిల్లా ఈ సంవత్సరం కొత్తగా 26 ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభిస్తున్నామని ఈ సంవత్సరం బాసర త్రిబుల్ ఐటీలో 126 మంది విద్యార్థులకు సీట్లు సాధించడం జరిగిందని నేడు సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వారందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని వారన్నారు అందుకని గ్రామ ప్రజలు అందరు సహకరించి విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని వారన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలుగా తీర్చిదిద్దబడతారని వారన్నారు. పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చి ప్రభుత్వ పాఠశాలను బలోపితం చేయాలని వారన్నారు.అనంతరం బాసర త్రిబుల్ ఐటీలో సీట్ సాధించిన విద్యార్థికి గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల ను సన్మానించారు అనంతరం విద్యార్థులకు పిఆర్టీయూ టిఎస్ సంఘం సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియలను అందజేశారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మకిలి కావేరి కుమార్, మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి,పిఆర్టీయూ టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ బోయిని పెల్లి రాంమోహన్ రావు, మేడిపల్లి మండల విద్యాధికారి లక్ష్మి నరసయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకట్ రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న, సిఆర్పి బర్ల నారాయణ, ఉపాధ్యాయులు వార్డు సభ్యులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సిడబ్ల్యూసి అధికారులకు గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేసిన.. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జూన్ 4: బూర్గంపహాడ్ (నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబూర్గంపహాడ్ మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్న ఆధ్వర్యంలో సీడబ్ల్యూసీ అధికారులకు వినతి పోలవరం ముంపు బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్43 అడుగుల కాంటూర్ రైతులకు పరిహారం ఇవ్వాలని విన్నపం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్, పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ బూర్గంపహాడ్ మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్న ఆధ్వర్యంలో స్థానిక రైతులు, మహిళలు సోమవారం కేంద్ర జల సంఘం సీడబ్ల్యూసీ అధికారులకు వినతి పత్రం అందజేశారు.బుధ, గురువారాల్లో సీడబ్ల్యూసీ బృందం సారపాక పెదవాగు పరిసర ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేయనున్న నేపథ్యంలో మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్న నేతృత్వంలో ముంపు బాధితులు అధికారులను కలిసి తమ సమస్యలు వివరించారు.

**వినతి పత్రంలోని ముఖ్యాంశాలు:** 1. 43 అడుగుల కాంటూర్ లోపు ఉన్న సారపాక, లక్ష్మీపురం, ఇరవెండి, భద్రాచలం లోతట్టు ప్రాంతాల్లోని ప్రతి ఎకరా పంట భూమిని సర్వే చేసి గుర్తించాలి. 2. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ముంపునకు గురయ్యే రైతులందరికీ శాశ్వత నష్టపరిహారం చెల్లించాలి. 3. ముంపు బాధిత కుటుంబాలందరికీ ఆర్ అండ్ ఆర్. ప్యాకేజీ వర్తింపజేయాలి. 4. వరద సమయంలో రివర్స్ ఫ్లో వల్ల నష్టం జరగకుండా సారపాక పెదవాగుపై రక్షణ కరకట్టలు నిర్మించాలి. 5. ప్రతి ఏటా ముంపునకు గురయ్యే భూములకు పంట బీమా సౌకర్యం కల్పించాలి.సిరిపురపు స్వప్న మాట్లాడుతూ: "పోలవరం పూర్తయితే బూర్గంపహాడ్ మండలంలోని వందలాది ఎకరాలు ప్రతి ఏటా నీట మునుగుతాయి. రైతుల బతుకులు ఆగమవుతాయి. సీడబ్ల్యూసీ అధికారులు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వే చేసి, బాధితులను నేరుగా కలిసి వాస్తవాలు తెలుసుకోవాలి. 43 అడుగుల కాంటూర్ అంటే మా పొలాలు, మా బతుకులు. మాకు న్యాయం జరిగే వరకు పోరాడతాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈసంపల్లి వెంకటేశ్వరలు, చెన్నం రవి, బూర్గంపాడు గ్రామపంచాయతీ సభ్యులు కేసుపాక శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మరో ఘనత సాధించిన ఐటిడీఏ భద్రాచలం పీవో రాహుల్...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 04, (నేటి మనదేశమ్)**,ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన జాతీయ పి ఓ కాన్ఫరెన్స్‌లో ఐటిడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ దేశంలోని ఉత్తమ ప్రాజెక్ట్ అధికారిగా ఎంపికై ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు.నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రంజనా చోప్రా చేతుల మీదుగా పీవో రాహుల్, ఏపీవో డేవిడ్ రాజ్‌లకు రూ.5 లక్షల ప్రోత్సాహక పురస్కారం అందజేశారు. గిరిజన మ్యూజియం, భద్రగిరి మార్ట్, ఉద్దీపకం, కెరీర్ గైడెన్స్, ఇలవేల్పుల చరిత్ర పరిరక్షణ, క్రీడల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకు ఈ గుర్తింపు లభించింది.ఇప్పటికే గవర్నర్ చేతుల మీదుగా 'బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు', ముఖ్యమంత్రి చేతుల మీదుగా 'బెస్ట్ రూరల్ టూరిజం అవార్డు', ఆదివాసీ ఐక్య వేదిక నుంచి 'ఆదివాసీ వికాస రత్న' బిరుదు అందుకున్న రాహుల్, ఇప్పుడు జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడం విశేషంగా నిలిచింది.ఐటిడీఏ అధికారులు, గిరిజన ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు పీవో రాహుల్‌కు అభినందనలు తెలిపారు.

# ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి,జూన్ 04.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**గ్రామసభ జయజయ హే తెలంగాణ గీతం తో ప్రారంభించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 532 గ్రామపంచాయతీలలో విడతల వారీగా ప్రత్యేక గ్రామసభలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు జూన్ 4, 6, 8, 10 తేదీలలో గ్రామసభలు నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇందులో భాగంగా గురువారం జిల్లాలోని 136 గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా దోమకొండ మండలంలోని గొట్టుముక్కుల గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరై గ్రామస్థులతో సమావేశమయ్యారు.గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు.ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్--2026ను గ్రామపంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. తడి, పొడి, శానిటరీ , ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు. గ్రీన్ బుట్టలో తడి వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక వ్యర్థాలను వేరు చేసి గ్రామపంచాయతీకి అందించాలని ప్రజలకు సూచించారు.గ్రామసభలో తాగునీటి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ( ఎస్ ఐ ఆర్-2026), పంటల మార్పిడి, బడిబాట కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.రైతులు సంప్రదాయ పంటలతో పాటు పంటల మార్పిడిని అలవాటు చేసుకొని ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రత్యేక గ్రామసభలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ గ్రామ సభలో ఎఫ్డిఓ, డిపిఓ, హార్టికల్చర్, డి ఎల్ పి ఓ, సర్పంచ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# టి-ఫైబర్ పరికరాల దొంగతనాల కేసును ఛేదించిన జగిత్యాల రూరల్ పోలీసులు


**రూ.4.52 లక్షల విలువగల 39 బ్యాటరీలు, 4 యూపీఎస్‌లు స్వాధీనం ముగ్గురు నిందితుల అరెస్టు, రిమాండ్ కు తరలింపు**



**జగిత్యాల, జూన్ 04(నేటి మన దేశమ్ ప్రతినిధి)**::గత కొంతకాలంగా గ్రామపంచాయతీ భవనాల్లో ఏర్పాటు చేసిన టి-ఫైబర్ పరికరాలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న వరుస దొంగతనాల కేసులను జగిత్యాల రూరల్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించి, వారి వద్ద నుండి సుమారు రూ.4.52 లక్షల విలువైన దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు జగిత్యాల రూరల్ సి.ఐ సుధాకర్ తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ సుధాకర్ నిందితుల వివరాలు వెల్లడించారు.జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తులో భాగంగా గురువారం ఉదయం ధరూర్ గ్రామ శివారులోని జగిత్యాల బైపాస్ రోడ్డుపై అంబేద్కర్ విగ్రహం సమీపంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.అనుమానాస్పదంగా వెళ్తున్నటీజీ -21u1774 నంబరు గల ఆటో రిక్షాను తనిఖీ చేయగా, అందులో భారీ సంఖ్యలో బ్యాటరీలు, యూపీఎస్ పరికరాలు లభ్యమయ్యాయి. వెంటనే ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, టి-ఫైబర్ పరికరాల దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు.పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు బండ అంజయ్య(38) గతంలో టి-ఫైబర్‌కు అనుబంధ సంస్థ అయిన స్టెర్‌లైట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌లో డ్రైవర్ గా, అనంతరం టెక్నీషియన్ గా పనిచేసినట్లు వెల్లడైంది. ఉద్యోగం మానేసిన అనంతరం గ్రామపంచాయతీ భవనాల్లోని టి-ఫైబర్ బ్యాటరీలు, యూపీఎస్‌లను దొంగిలించాలనే పథకాన్ని రూపొందించి, తన సహచరులు మండలి రవి(49), చెమేల్ల నరేష్(38)లకు తెలిపాడు.ముగ్గురు కలిసి గత నెల రోజులుగా ధర్మారం, లక్ష్మీపూర్, తిమ్మాపూర్, కల్లెడ, సంగంపల్లి, హన్మాజీపేట, అనంతారం, గుట్రాజ్‌పల్లి, అంతర్గాం, గొల్లపల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన టి-ఫైబర్ పరికరాలను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడినట్లు ,దొంగిలించిన బ్యాటరీలు, యూపీఎస్‌లను ఆటోలో తరలించి ఒకచోట నిల్వ చేసి, విక్రయించేందుకు తీసుకెళ్తున్న సమయంలో పట్టుకున్నట్లు జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్ తెలిపారు. వారి వద్ద నుండి బ్యాటరీలు --39, యుపిఎస్,పవర్ సప్లయర్లు -- 4బజాజ్ ప్యాసింజర్ ఆటో-01 స్వాధీనం చేసుకొని నిందితులకు పంపినట్లు సీఐ సుధాకర్ తెలిపారు.

# ఆకట్టుకున్న రామక్రిష్ణ డిగ్రీ,పిజి కళాశాల్లో వీడ్కోల వేడుకలు



**కోరుట్ల జూన్ 04(నేటి మన దేశమ్ ప్రతినిధి)**:: పట్టణంలోని రామక్రిష్ణ డిగ్రీ మరియు పిజి కళాశాల్లో మొదటి, మరియు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మూడవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు అడియోస్ -2026 ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్కె గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ మరియు కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. కళాశాలలో అధ్యాపకులుగా బోధించి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించిన లింగాల లక్ష్మణ్, పుల్ల సాయి గౌడ్ ,మామిడిపల్లి రామకృష్ణ, జే .రంజిత్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లో జేఏవో గా ఉద్యోగం సాధించిన కైరం కొండ ప్రసాద్ విశిష్ట అతిథులుగా పాల్గొని విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి...

**జిల్లా కలెక్టర్ కె.హారిత**



**కొమురం ఆసిఫాబాద్,జూన్ 04 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** జిల్లాలోని కాగజ్ నగర్ పురపాలికను పరిశుభ్రంగా ఉంచేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌక్ తీరం రాజ్ టాకీస్ చౌరస్తా వరకు గల రహదారిని మున్సిపల్ అధికారులు, స్థానిక వార్డు కౌన్సిలర్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని తెలిపారు. మున్సిపల్ అధికారులు ప్రతిరోజు మురుగు కాలువలు శుభ్రపరచాలని, ప్రతి రోజు తడి, పొడి చెత్తను సేకరించాలని తెలిపారు. పట్టణంలోని గురుకృప టిఫిన్ సెంటర్ నిర్వాహకులు నీటిని, వినియోగించిన ప్లేట్లను రోడ్డుపై పడవేసినందుకు టిఫిన్ సెంటర్ యజమానికి జరిమానా విధించాలని మున్సిపల్ కమిషనర్ తిరుపతిని ఆదేశించారు. దుకాణాల యజమానులు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్లను రోడ్డుపై పడవేయకుండా చెత్త కుండీలో వేయాలని, పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపడతాం...జిల్లా కలెక్టర్ కె.హరిత




**కొమురం ఆసిఫాబాద్,జూన్ 04 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** జిల్లాలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లా ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు ఈ నెల 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, బూత్ స్థాయి అధికారులు తమ పరిధిలోని ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారం అందించి ధ్రువపత్రాలు జతచేసిన ఫారాన్ని తిరిగి తీసుకొని బి.ఎల్.ఓ. యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఇప్పటికే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరిగిందని, రాజకీయ పార్టీల తరపున బూత్ స్థాయి ఏజెంట్ల జాబితాను తీసుకోవడం జరిగిందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలో 320 పోలింగ్ కేంద్రాలు, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 358 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఈ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో చేపట్టి ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు జమీల్, నాయబ్ తహసిల్దార్ శ్యాం లాల్, రామ్ లాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమురం ఆసిఫాబాద్,జూన్ 04 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న జిల్లా మహిళా సమాఖ్య ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో 6 కోట్ల రూపాయల అంచనాలతో నిర్మిస్తున్న జిల్లా మహిళా సమాఖ్య ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ ధర్మేందర్ లతో కలిసి సందర్శించి పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 6 కోట్ల రూపాయల అంచనాలతో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి త్వరలో ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. భవనానికి రంగు, విద్యుత్ సంబంధించిన పనులు, కిటికీలు, దర్వాజాలు బిగించే పనులను వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. భవన నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, భవన నిర్మాణం గుత్తేదారు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలంక మాజీ అధ్యక్షుడు రాజపక్స

## విదేశీ ప్రయాణంపై నిషేధం



కొలంబో : 2019 ఈస్టర్ దాడుల కేసులో మాజీ అధ్యక్షుడు గొటబయ రాజపక్స విదేశీ ప్రయాణంపై శ్రీలంక కోర్టు నిషేధం విధించింది. ఈ కేసుపై విచారణ చేపడుతున్న సిఐడి దాఖలు చేసిన పిటిషన్ పై కొలంబో ఫోర్ట్ మెజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి పసన్ అమరశేఖరా ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆయనతో పాటు మాజీ ఆర్మీ కల్నల్ మొహమ్మద్ అన్సార్, మాజీ నిఘా అధికారి ప్రేమానంద ఉదలగమా (అలియాస్ శివ) లపై కూడా విదేశీ ప్రయాణంపై ఆంక్షలు విధించింది.

2019 ఏప్రిల్ 21న దేశవ్యాప్తంగా చర్చిలు, విలాసవంతమైన హోటళ్లు లక్ష్యంగా జరిగిన ఆత్మాహుతి దాడుల్లో 11మంది భారతీయులు సహా 270మంది మరణించిన సంగతి తెలిసిందే.

# ఐసోలేషన్ నుంచి..

## 11 మంది ఎబోలా పేషెంట్లు పరార్



ఆఫ్రికా ఖండంలోని కాంగోలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ఎబోలా సోకిన 11 మంది పేషెంట్లు ఐసోలేషన్ కేంద్రాల నుంచి పరారవడం ఆందోళనలు రేకెత్తించింది. మరోవైపు.. ఈ వ్యాధితో మృతిచెందిన వారిని ఖననం చేసే బృందంపై మూక దాడి జరిగింది. దక్షిణ కివులోని కటానా పట్టణంలో ఎబోలాతో చనిపోయిన వ్యక్తికి అంత్యక్రియలు చేస్తున్న బృందంపై కొందరు మూక దాడి చేశారు. దీంతో ఆ మృతదేహాన్ని అక్కడే వదిలేసి ఆ బృందం పారిపోయింది. దీంతో స్థానికులే అంత్యక్రియలు నిర్వహించాల్సి వచ్చింది. దీనివల్ల వైరస్ మరింత వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మరోవైపు.. ఇటూరిలో ఉన్న ఐసోలేషన్ కేంద్రాల నుంచి ఎబోలా రోగులు పారిపోయారు. అదే సమయంలో కొన్ని ప్రావిన్స్‌లలో సాయుధ మూకలు మానవతా సాయానికి ఆటంకం కలిగిస్తున్నాయి. దీంతో ఇక్కడి భద్రతా పరిస్థితులపై ఆందోళనలు నెలకొన్నాయి. కాంగో జాతీయ ప్రజారోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. దేశంలో ఇప్పటివరకు 363 ఎబోలా కేసులు నమోదయ్యాయి. బుండిబుగ్యో వైరస్ కారణంగా 62 మంది మరణించారు. వ్యాధి సోకిన వారిని కనుగొనడంలో కొంత మెరుగుదల కన్పించినట్లు అధికారులు తెలిపారు.

ఉగాండాలో కూడా 15 కేసులు నిర్ధరణ కాగా.. ఒక మరణం సంభవించింది. ఆఫ్రికా దేశాల్లో ఎబోలా కేసులు పెరుగుతుండటంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలు అప్రమత్తమయ్యాయి. ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులను స్క్రీనింగ్ చేస్తూ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి.

# రూ.2 లక్షల విలువైన పరుపులు పర్చి..

## ప్రాణాలు కాపాడి



ఢిల్లీ : దిల్లీలోని ఓ హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో విదేశీయులు సహా 21 మంది మృతి చెందారు. ఆ సమయంలో సమీపంలోనే ఉన్న పరుపుల దుకాణం యజమాని రియాజుద్దీన్ మన్సూరి, అతని కుమారుడు అర్మాన్ సకాలంలో స్పందించకపోయి ఉంటే పరిస్థితి మరింత దిగజారేదే! క్లిష్ట సమయంలో వారు మానవత్వం చాటుకున్నారు. తమ దుకాణంలోని రూ.2 లక్షలకుపైగా విలువైన కొత్త పరుపులను, దుప్పట్లను.. ఘటనాస్థలం వద్ద నేలపై పర్చారు. అక్కడున్నవారూ తలో చేయి వేశారు. దీంతో భవనంలో చిక్కుకున్న అనేక మంది సురక్షితంగా బయటకు దూక గలిగారు. "ప్రమాదం గురించి తెలిసిన వెంటనే.. ఘటనాస్థలానికి చేరుకున్నాను. అప్పటికే కింది అంతస్తు మొత్తం మంటల్లో చిక్కుకుంది. పైఅంతస్తుల్లో చిక్కుకున్నవారు.. తాము కిందకు దూకాలా? అని అరుస్తూ ఉన్నారు. దీంతో వెంటనే దుకాణం నుంచి 20-22 పరుపులు, దుప్పట్లు తీసుకొచ్చి భవనం బయట నేలపై పర్చాం" అని 'పీటీఐ'కి అర్మాన్ తెలిపారు. "మృతదేహాలు, క్షతగాత్రుల తరలింపు కోసం బెడ్‌షీట్లు సహా రూ.2 లక్షల సామగ్రి ఇచ్చాం. మానవత్వం కోణంలో అందరూ సమానమే. తోటివారికి సాయం చేయడం నా కర్తవ్యం" అని రియాజుద్దీన్ చెప్పారు. ఈ కుటుంబం దాదాపు నాలుగు దశాబ్దాలుగా హోటల్‌కు ఎదురుగా పరుపుల దుకాణం నడుపుతోంది. పలువురు స్థానికులూ తమవంతు రెస్క్యూ చర్యల్లో పాల్గొన్నారు. వసీమ్ రాజా అనే వ్యక్తి.. క్షతగాత్రులకు సీపీఆర్ చేశారు. తాను ఓ ఆస్పత్రిలో పనిచేస్తున్నానని, ఆ అనుభవంతో సాయం అందించినట్లు ఆయన తెలిపారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి కొంతమంది.. ఘటనాస్థలం నుంచి మృతదేహాలు, క్షతగాత్రులను తరలించారు.

ఇదిలా ఉండగా.. విపత్కర పరిస్థితుల్లో మానవత్వం చాటుకున్న రియాజుద్దీన్, అర్మాన్‌లపై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తాయి. ఇటువంటి గొప్ప పనులను అభినందించాలని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలని నెటిజన్లు కోరారు. అదేవిధంగా వారికి జరిగిన నష్టానికి తగిన పరిహారం చెల్లించాలన్నారు.

### దిల్లీ అగ్నిప్రమాదం.. బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పాలసీ వెనక్కి

దిల్లీలో ఫ్లరిష్ స్టే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ హోటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ హోటల్ భవనంలోని వైరింగ్‌లోని లోపాలే షార్ట్ సర్క్యూట్‌కు కారణమని పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఎల్‌పీజీ సిలిండర్ పేలిన దాఖలాలు లేవని ప్రాథమికంగా గుర్తించినట్లు పేర్కొన్నాయి. ఆ భవనాన్ని మంటలు చుట్టుముట్టిన తీవ్రతను చూస్తే.. అది సిలిండర్ పేలుడు వల్ల కాదని తెలుస్తోందన్నాయి. హోటల్ బేస్‌మెంట్, పైఅంతస్తులో రెండు కిచెన్‌లు ఉన్నాయి. వాటిలో ఎలాంటి పేలుడు జరగలేదని తెలుస్తోంది. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి.

# ఇజ్రాయిల్ దాడుల్లో

## తొమ్మిది మంది మృతి



గాజా : గాజా నగరంలో వేర్వేరు ప్రదేశాల్లో నివాసిత భవనాల్ని లక్ష్యంగా చేసుకుని గురువారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ సైన్యం జరిపిన నాలుగు దాడుల్లో తొమ్మిది మంది మృతి చెందారు. 15 మందికి గాయాలయ్యాయని సహాయక బృందాలు, షిఫా ఆసుప్రతి వర్గాలు ధృవీకరించాయి. కాగా, ఈ ఘటనలో అల్-ముఖబరత్ ప్రాంతంలో ఇజ్రాయిల్ సైన్యం జరిపిన దాడుల్లో ఒకే కుటుంబానికి చెందిన తల్లిదండ్రులిద్దరూ, ఇద్దరు పిల్లలు మృతి చెందారు. ఇక గాజా నగరానికి పశ్చిమాన ఉన్న టెల్ అల్-హవా పరిసర ప్రాంతంలో జరిపిన దాడుల్లో అబు మరాక్ కుటుంబానికి చెందిన ఓ జంట చనిపోయారు. గాజాకు ఉత్తరాన ఉన్న షేక్ రద్వాన్ ప్రాంతంలో నివాస భవనంపై జరిగిన బాంబు దాడికి భార్యాభర్తలిద్దరూ హత్యకు గురయ్యారు. ఇక పశ్చిమాన ఉన్న అల్-షాటి శరణార్థి శిబిరంపై జరిగిన నాలుగో దాడిలో ఒక వ్యక్తి మరణించగా, పలువురు గాయపడ్డారు.

# అత్తను తలపై మోస్తూ..

## 260 కి.మీ.ల పాదయాత్ర



భరత్‌పుర్: అత్తగారి చిరకాల వాంఛను తీర్చేందుకు హరియాణాకు చెందిన ప్రముఖ జానపద గాయని కాజల్ చౌధరీ సాహసయాత్రకు ఉపక్రమించారు. నడవలేని స్థితిలో ఉన్న తన అత్త చంద్రీదేవి (90)ని ప్లాస్టిక్ టబ్బులో ఎత్తుకొని 260 కి.మీ.ల పాదయాత్రకు బయలుదేరారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని మథుర, బృందావన్ సహా మరికొన్ని పవిత్ర క్షేత్రాలను సందర్శిస్తూ 'బ్రిజ్ పరిక్రమ' యాత్ర చేస్తుంటారు. ఇది 84 కోసుల (ఒక్కో కోసు 3.2 కి.మీ) దూరం ఉంటుంది. ఇందులో భాగంగా శ్రీకృష్ణుడి జన్మస్థలి మథుర మొదలు హరియాణా, రాజస్థాన్‌లలో ఆయన బాల్యం, యవ్వనంలో నడయాడిన పవిత్ర ప్రదేశాలను భక్తులు సందర్శిస్తుంటారు. సాధారణంగా ఈ ఆధ్యాత్మిక పాదయాత్రను పూర్తిచేయడానికి సుమారు 40 రోజుల సమయం పడుతుంది. "మా అత్తయ్య నన్ను కోడలిలా కాదు, సొంత బిడ్డలా ఆదరించింది. ఆమె రుణం తీర్చుకోవడం నా ధర్మం" అంటున్న కాజల్‌కు పలు గ్రామాల్లో జనం పూలమాలలు, హారతులతో స్వాగతం పలుకుతున్నారు.

# ఘోరం.. 700 తిమింగలాలు,


## డాల్ఫిన్ల ఊచకోత



నార్త్ అట్లాంటిక్ సముద్రంలోని ఫారో దీవుల్లో ఘోరం జరిగింది. అక్కడి సంప్రదాయమైన 'గ్రైండాడ్రాప్'లో భాగంగా ఏకంగా ఒక్క రోజులో 700కు పైగా తిమింగలాలు, డాల్ఫిన్లను ఊచకోత కోశారు. దీంతో సముద్ర తీరం ఎర్రగా మారి పోయింది. మే 27న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రపంచ పర్యావరణ సంస్థ 'సీ షెఫర్డ్' ప్రకారం.. టోర్షావన్‌లో సాండెగెర్ది బే వద్ద వేటగాళ్లు 402 పైలట్ తిమింగలాలను, నాలుగు బాటిల్‌నోస్ డాల్ఫిన్‌లను ఒడ్డుకు తీసుకొచ్చి.. వాటి శరీరాన్ని చీల్చారు. ఇదేవిధంగా స్కాలబోట్నూర్‌లో 168 వైట్ సైడెడ్ డాల్ఫిన్‌లు, హోల్విక్‌లో 132 వైట్ సైడెడ్ డాల్ఫిన్‌లను చంపేశారు. ఓ సమయంలో వాటిని చంపేందుకు ఉపయోగించే ఆయుధాలు కొరత ఏర్పడటంతో.. కొక్కేలు, కత్తులు ఉపయోగించి వాటి శరీరాలను చీల్చేశారు. దీంతో అవి ఒడ్డున విలవిలా కొట్టుకుంటూ ప్రాణాలు వదిలాయి. ఈ వధను చిన్నారులు సహా అనేకమంది సముద్రపు ఒడ్డున ఉండి చూడటం గమనార్హం. సీ షెఫర్డ్‌లోని ఫారో దీవుల డైరెక్టర్ వాలెంటీనా క్రాస్ట్.. దీన్ని తీవ్రంగా ఖండించారు. అమాయక జంతువులను ఇంత క్రూరంగా బాధించి చంపడాన్ని సమర్థించలేమన్నారు. ఈ సందర్భంగా ఈ సంప్రదాయాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ సామూహిక వధ అనేది 1000 ఏళ్ల నాటి సంప్రదాయంగా అక్కడి వారు చెబుతున్నారు. అయితే, జంతు ప్రేమికులు దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆధునిక కాలంలో ఇది అనాగరికమైన చర్యని, కాలం చెల్లిన పద్ధతిగా దీన్ని అభివర్ణిస్తున్నారు.

# మరోసారి నీట్ పరీక్ష రాయలేనంటూ విద్యార్థిని ఆత్మహత్య..

## ఆలస్యంగా వెలుగులోకి ఘటన



భోపాల్ : మరోసారి నీట్ పరీక్ష రాయలేనంటూ ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడింది. గత నెల 20న జరిగిన ఈఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ మావ్‌గంజ్ జిల్లాలోని మగానియా గ్రామానికి చెందిన ఆకాంక్ష చతుర్వేది (18) డాక్టర్ కావాలని కలలు కంది. తన కలను నిజం చేసుకునేందుకు నాగ్ పూర్ లోని కోచింగ్ సెంటర్ లో నీట్ కోసం ప్రిపేరైంది. ఆమెకు సహాయంగా ఉండేందుకు తల్లిదండ్రులు కూడా అక్కడే జీవనోపాధి వెతుక్కున్నారు. తండ్రి వ్యవసాయం చేస్తూ, వంటలు కూడా చేసేవాడు. ఆమె చదువు కోసం కిసాన్ క్రెడిట్ కార్డ్ పై రూ.3 లక్షలు అప్పుగా తీసుకున్నారు. అలాగే, బంధువుల నుంచి కూడా కొంత అప్పుగా తీసుకున్నారు. ఆకాంక్ష కూడా గత నెల 3న జరిగిన పరీక్షకు హాజరైంది. పరీక్ష బాగా రాశానని, తనకు మంచి మార్కులు వస్తా యని పరీక్ష అనంతరం తన బంధువులు, సన్నిహితులకు చెప్పింది. అయితే, వారం రోజులకే నీట్ పేపర్ లీకైందన్న ఆరోపణలతో ఎన్ టి ఎ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో మళ్లీ పరీక్ష రాయాల్సి రావడంతో తీవ్ర ఒత్తిడికి గురై గత నెల 20న తన గదిలో ఆత్మహత్యకు పాల్పడింది. తనకు మళ్లీ నీట్ పరీక్ష రాసేంత శక్తి లేదని, తల్లిదండ్రుల ఆకాంక్షలకు నెరవేర్చలేక పోతున్నానని, వారికి క్షమాపణలు అంటూ సూసైడ్ లేఖలో పేర్కొంది.

# పంజాబ్‌లో సెక్యూరిటీ అలర్ట్..

## ఐదు దేవాలయాలకు బాంబు బెదిరింపులు



పంజాబ్‌లోని ఐదు ప్రముఖ దేవాలయాలకు గురువారం బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. కొన్ని ప్రభుత్వ సంస్థల్లో కూడా పేలుళ్లు జరుపుతామని ఆ ఈమెయిల్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దాంతో అప్రమత్తమైన వారు ఆ ఆలయాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరో రెండు రోజుల్లో ఆపరేషన్ బ్లూ స్టార్‌కు 42 ఏళ్లు పూర్తికానున్న నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసు కోవడం ఆందోళన కలిగిస్తోంది. అమృత్‌సర్ లోని దుర్గియానా ఆలయం, పఠాన్‌కోట్‌లోని ముక్తేశ్వర్ ధామ్ ఆలయం, జలంధర్‌లోని దేవీ తలాబ్ మందిర్, భటిండాలోని మైసర్ ఖానా ఆలయం, పటియాలాలోని మాతాకాళీ ఆలయానికి ఈ బెదిరింపులు వచ్చాయి. ఆపరేషన్ బ్లూస్టార్ (ౡజూవతీళఅశీఅ దీశ్రీబవ ళ్ఘుతీ)కు 42 ఏళ్ల కావొస్తుండటంతో ఇప్పటికే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు.. ఈ బెదిరింపు మెయిల్‌తో మరింత అప్రమత్తమయ్యారు. ఇప్పటికే దేవీ తలాబ్ ఆలయం వద్ద నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని వెల్లడించారు. ప్రజలను భయపెట్టే ఉద్దేశంతో చేసిన నకిలీ బెదిరింపులుగా కనిపిస్తున్న ప్పటికీ.. ఎలాంటి రిస్క్ తీసుకోబోమన్నారు.

1984 జూన్‌లో ఆపరేషన్ బ్లూ స్టార్ కొనసాగింది. ప్రార్థనాలయంలో దాక్కున్న తీవ్రవాదులను పట్టుకునేందుకు భారత సైన్యం సైనిక చర్య చేపట్టింది. మేజర్ జనరల్ బ్రార్ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ 'ఆపరేషన్ బ్లూ స్టార్'.. భారత సైన్యం చేపట్టిన అతిపెద్ద సైనిక చర్యల్లో ఒకటిగా నిలిచింది. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు చేపట్టిన ఆ సైనిక చర్యలో 83 మంది భారత సైనికులు అమరులయ్యారు. వేర్పాటువాద నేత భింద్రన్ వాలేతో పాటు ఇతర వేర్పాటువాద నేతలూ హతమయ్యారు

# ఖమేనీని కలవాలనుంది.. ట్రంప్ వ్యాఖ్యలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీని కలవాలనిఉందని చెప్పారు. ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైన రోజునే మొజ్తాబా గాయపడ్డారు. తర్వాత ఆయన కోమాలో ఉన్నారని వార్తలు వచ్చాయి. అయితే ఇరాన్ నిర్ణయాలపై ఆయన ప్రభావం చూపుతున్నారని అమెరికా అధ్యక్షుడు అంగీకరించారు. "అక్కడ చాలాకాలంగా ఉన్న పద్ధతి ప్రకారంగానే.. ఆయన ఆమోదం తెలుపుతున్నారని అంటున్నారు. మొదట ఆయన తండ్రి, ఇప్పుడు ఈయన.. ఇదంతా వారసత్వక్రమం అనుకుంటాను" అని ఇరాన్ పాలన శైలి గురించి మాట్లాడారు. అలాగే ఇరాన్ వద్ద ఎట్టిపరిస్థితుల్లో అణ్వాయుధాలు ఉండకూడదని అధ్యక్షుడు పునరుద్ఘాటించారు. అందుకు ఇరాన్ కూడా అంగీకరించిందని చెప్పారు. ఇరాన్-అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రతిష్టంభన కొనసాగుతోన్న వేళ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉంటే..

ఒప్పందం ఖాయమవు తుందనే సమయంలో అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణలు భగ్గుమన్న సంగతి తెలిసిందే.

ఇరాన్‌లోని గెరుక్, ఖేష్మ్ ద్వీపంపై శని, ఆదివారాల్లో అమెరికా చేపట్టిన వైమానిక దాడులకు ప్రతీకారంగా గల్ఫ్ దేశాలపై ఇరాన్ విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో కువైట్‌లోని విమానాశ్రయంపై ఇరాన్ చేసిన డ్రోన్ దాడుల్లో ఒక భారతీయుడు ప్రాణాలు కోల్పోయారు.

# వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలితో సమావేశమైన విదేశాంగమంత్రి



న్యూఢిల్లీ : భారత విదేశాంగ మంత్రి జైశంకర్ గురువారం వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ తో సమావేశ మయ్యారు. వెనిజులాతో సంబంధాలను బలోపేతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. న్యూఢిల్లీలో వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ తో సమావేశం కావడం సంతోషంగా ఉందని సోషల్ మీడియా ఎక్స్ లో పోస్ట్ చేశారు. భారత్-వెనిజులా సంబంధాల పట్ల ఆమెకున్న దీర్ఘకాల నిబద్ధతను తాము గౌరవిస్తామని అన్నారు. ప్రధాని మోడీతో ఆమె సమావేశం ఇరుదేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన తెలిపారు. ఐదు రోజుల పర్యటన నిమిత్తం డెల్సీ రోడ్రిగ్జ్ గురువారం భారత్ కు చేరుకున్న సంగతి తెలిసిందే.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఉచిత రక్త పరీక్షల కార్యక్రమం ప్రారంభం



**కామారెడ్డి,జూన్ 04.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బిక్నూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా సంఘాల సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత రక్త పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించి, మహిళలకు నిర్వహిస్తున్న రక్త పరీక్షల తీరును పరిశీలించారు. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఇటువంటి పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రక్తహీనత వంటి సమస్యలను గుర్తించి తగిన చికిత్స పొందాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవీందర్, సర్పంచ్, గ్రంథాలయం చైర్మెన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, తహసీల్దార్, డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, మండల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన.- ప్రగతి ప్రణాళిక ప్రధాన లక్ష్యం : జిల్లా కలెక్టర్ అంకిత్.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 04, (నేటి మనదేశమ్)**,ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6వ తేదీ నుండి అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా అమలు చేయబడుతోందని తెలిపారు.గ్రామ సభలు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేసే సమర్థవంతమైన వేదికలని అన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్యం, వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు .రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి విధానాలను అనుసరించాలని, వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంటల దిగుబడులు పెరిగేలా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు.గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటు ప్రతి కుటుంబం అలవరుచుకోవాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు.బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, రైతులు, గ్రామస్థులు పంట పొలాలకు వెళ్లే రహదారుల అభివృద్ధి, గ్రామంలోని విద్యుత్ అదనపు లైన్లు , అంతర్గత రహదారుల నిర్మాణం, తాగునీటి కి ఆర్వో వాటర్ ప్లాంట్ ఎర్పాటు వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను వెంటనే చర్యలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామారావు, డి ఆర్ డి ఓ విద్యా చందన, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో గంజాయి విక్రేతలు అరెస్ట్...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నేటి మనదేశమ్)**భద్రాచలం గోదావరి కరకట్ట, రెడ్డి సత్రం సమీప ప్రాంతంలో నిర్వహించిన పెట్రోలింగ్‌లో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను భద్రాచలం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ పి. శ్యాం ప్రసాద్ సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీల్లో వాడపర్తి సురేష్, షేక్ షఫీర్ పాషా ( సప్పు) అనే ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా విచారించారు. వారి వద్ద నుంచి సుమారు ఒక కిలో గంజాయి, ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.45 వేలుగా పోలీసులు తెలిపారు.గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తూ లాభాలు పొందుతున్నట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లి దండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని డీఎస్పీ సూచించారు.గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, రవాణా, నిల్వపై సమాచారం ఉన్నవారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక**

**పోరుమల్లలో ప్రత్యేక గ్రామసభ**



**జగిత్యాల/మేడిపల్లి జూన్ 4(నేటి మన దేశమ్ ప్రతినిధి)**::అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలో ప్రత్యేక గ్రామసభలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో వర్షాకాల ముందస్తు చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, జల సంరక్షణ, వన మహోత్సవం, సురక్షిత తాగునీరు, వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా సంరక్షణ, “అరైవ్ అలైవ్” కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. మహిళల భద్రత, రోడ్డు భద్రత అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో సురక్షితమైన తాగునీటి సరఫరా కోసం అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రానున్న వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు వినియోగిస్తూ వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, నీటి వనరులను సంరక్షిస్తూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామంలో ఐదు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉండగా, ఇప్పటికే ఒక భవనానికి మంజూరు లభించిందని, మిగిలిన భవనాలకు అవసరమైన భూమి అందుబాటులో ఉంటే మంజూరు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే మూడు వీఓ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉండగా, ఒక భవనానికి ఇప్పటికే మంజూరు లభించిందని, మిగిలిన రెండు భవనాలకు భూమి అందుబాటులో ఉంటే మంజూరు కల్పిస్తామని పేర్కొన్నారు. మంజూరైన భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, ఎంపీడీవో, తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి కేంద్రం భారీ వరం

**- జాతీయ రహదారుల విస్తరణతో ఉత్తర తెలంగాణకు కొత్త ఊపు**

**- ఎంపీ అరవింద్ అన్న కృషితో రహదారుల అభివృద్ధికి నిధుల మంజూరు**

**- భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి**



**జగిత్యాల, మే 04(నేటి మన దేశమ్ ప్రతినిధి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరో కీలక నిర్ణయం తీసుకుందని భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ బాధ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి తెలిపారు. ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన జాతీయ రహదారుల విస్తరణకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం హర్షణీయమని ఆమె పేర్కొన్నారు. ఆర్మూర్--జగిత్యాల--మంచిర్యాల జాతీయ రహదారి మరియు జగిత్యాల--కరీంనగర్ జాతీయ రహదారిని నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆమె వెల్లడించారు. వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల ద్వారా ఉత్తర తెలంగాణలో రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కానుందని తెలిపారు. ఇందుకు కృషిచేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నకు జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ రహదారుల విస్తరణతో జగిత్యాల, కరీంనగర్, నిజామాబాద్, మంచిర్యాల ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు రవాణా సమయం తగ్గుతుందని ఆమె అన్నారు. రైతులు తమ పంటలను మార్కెట్లకు త్వరగా తరలించే అవకాశం కలుగుతుందని, వ్యాపార కార్యకలాపాలు వేగవంతమవుతాయని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తున్నారని డాక్టర్ భోగ శ్రావణి తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానం మెరుగుపడటంతో ఆర్థికాభివృద్ధి వేగవంతమవుతోందని చెప్పారు.రహదారుల విస్తరణతో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు పెరిగి యువతకు ఉపాధి లభిస్తుందని, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టులు మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రతి ప్రాంతానికి సమాన అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు చేపడుతోందని డాక్టర్ భోగ శ్రావణి తెలిపారు. ఈ జాతీయ రహదారుల విస్తరణ తెలంగాణ ఆర్థిక ప్రగతికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఎంతో దోహదపడుతుందని ఆమె అన్నారు.

## బీఈడ్ సెట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే సన్మానం

**మహబూబ్‌నగర్ జూన్ 04. (నేటి మనదేశమ్):** : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఈడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (బీఈడ్ సెట్)లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన మహబూబ్‌నగర్ విద్యార్థులు నీరటి ఉదయ్ కుమార్ రెడ్డి, మహ్మద్ ఒమర్ ముజాహిద్‌లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందించారు. సోషల్ కేటగిరీలో 150 మార్కులకు గాను 122.58 మార్కులు సాధించి రాష్ట్రంలో 3వ ర్యాంకు పొందిన నీరటి ఉదయ్ కుమార్ రెడ్డి, గణిత విభాగంలో 150 మార్కులకు గాను 119 మార్కులు సాధించిన మహ్మద్ ఒమర్ ముజాహిద్ ప్రతిభను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మహబూబ్‌నగర్ జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చిన విద్యార్థులను



అభినందించారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈవో ఫారూఖ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సంతోష్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ బాధ్యతలు స్వీకరణ



**కామారెడ్డి, జూన్ 04.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సంతోష్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశి ష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించినారు.

## జీవిత బీమా ఏజెంట్ల సమైక్య వరంగల్ డివిజన్ ఉమెన్స్ వెల్ఫర్ చైర్మన్ గా టి సరస్వతి ఎన్నిక.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నేటి మనదేశమ్)**భారతీయ జీవిత భీమా వరంగల్ జోనల్ కొత్తగూడెం బ్రాంచ్ అధ్యక్షులు అల్లాడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, వరంగల్ డివిజన్ ఉమెన్ వెల్ఫేర్ చైర్మన్ గా టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామానికి చెందిన టి. సరస్వతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమెను బ్రాంచ్ సభ్యులకు ఘనంగా పరిచయమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ మాట్లాడుతూ, జూన్ 17, 18 తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న ఆల్ ఇండియా జనరల్ బాడీ మీటింగ్కు ప్రతి బ్రాంచ్ నుండి కనీసం 50 మంది ప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు బ్రాంచ్ అధ్యక్షులు అల్లాడి నాగేశ్వరరావు మాట్లాడుతూ 50 మందికి తగ్గకుండా ఆలిండర్ జనరల్ బాడీకి ఏజెంట్ మిత్రులు తీసుకువస్తామని చెప్పి హామీ ఇచ్చారు. డివిజన్ కమిటీ లోకి ఉప్పలయ్య తీసుకున్నారు. జూలై నెలలో బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించాలని, ప్రైమరీ మెంబర్‌షిప్ ను అధిక సంఖ్యలో నమోదు చేయాల ని పిలుపునిచ్చారు. ఏజెంట్ల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను ప్రస్తావిస్తూ. ఏజెంట్ల మెడికల్ క్లెయిమ్ పరిమితిని 25 లక్షలకు పెంచాలి. గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజీని 50 లక్షలకు పెంచాలి. ప్రస్తుతం 69 సంవత్సరాల వరకు మాత్రమే అమలులో ఉన్న ఏజెంట్ల గ్రూప్ ఇన్సూరెన్స్‌ను, ఎల్ఐసీలో వారు పనిచేసే మొత్తం కాలానికి వర్తించేలా చేయాలి.అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజన్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ బెల్లంకొండ శ్రీనివాస్, బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి సంగం భాస్కర్ రావు, ట్రెజరర్ కాసుల శంకర్, మార్కాపురి నరసింహారావు, సాంబశివరావు, నిత్యానందం, డి చంద్రమౌళి, యాకయ్య, ఉప్పలయ్య, కె. సుగుణాకర్, ఎస్. రాజేశ్వరరావు, వీరభద్రం రాజు, వెంకటేశ్వరరావు, రాంబాబు, ప్రసాద్ సిరాజుద్దీన్, రెంటపల్లి రాజు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు, వినతి పత్రం అందజేసిన... కాంగ్రెస్ పార్టీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జూన్ 4: పినపాక నియోజకవర్గం ( నేటి మన దేశమ్ ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండలంలోపోలవరం బ్యాక్ వాటర్ కారణంగా బూర్గంపహాడ్ పరిసర ప్రాంత ప్రజలకు మరియు రైతంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతొందని పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీపురం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి వెంకటేష్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తు పై స్పష్టమైన అవగాహన లేకపోవడంతో పినపాక నియోజకవర్గం లోని బూర్గంపాడు, అశ్వాపురం మండలలోని కొన్ని గ్రామాలు జలదిరిగ్బంధంలో చిక్కుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పోలవరం నిర్వాసిత బాధితులకు ఏ విధమైన నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందో, తెలంగాణలోని పోలవరం నిర్వసితా బాధితులకు కూడా అదే నష్టపహారాన్ని ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సి డబ్ల్యూ సి అధికారులకు వినతి పత్రాన్ని అందజేసి స్పష్టమైన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని కోరినట్లు తెలిపారు.

## అక్రమంగా ఇసుక, మట్టి రవాణా చేస్తే చర్యలు...



**కొమురం ఆసిఫాబాద్,జూన్ 04 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** :, సరైన అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తరలింపు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హరిత హెచ్చరించారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం మాండవ, ఆరెగూడ, అనుకోడ గ్రామాల పరిధిలోని చెరువులను ఆమె సందర్శించి పరిశీలించారు. నజ్రుల్ నగర్ విలేజ్ నెం.12 గ్రామ పరిధిలో మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను తనిఖీ చేశారు.తనిఖీలో సంబంధిత వ్యక్తుల వద్ద ఎలాంటి అనుమతులు లేదా అవసరమైన పత్రాలు లేవని గుర్తించారు. దీంతో ఆ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అక్రమంగా మట్టి లేదా ఇసుక తరలింపుకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మట్టి, ఇసుక రవాణా చేపట్టే ముందు సంబంధిత శాఖల నుండి తప్పనిసరిగా అనుమతులు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండల తహసీల్దార్ మధుకర్, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ గ్లోబల్ సిటీగా మారే దిశగా అడుగులు వేస్తుంది.. ఇది తెలంగాణకే గర్వకారణం...

స్మార్ట్ సిటీ కా మతలబ్ సిర్ఫ్ టెక్నాలజీ నహీం, బల్కి లోగోం కీ జిందగీ కో ఆసాన్ బనానా హై....

ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్ సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, జూన్ 4: నేటి మన దేశమ్ ప్రతినిధి** కరీంనగర్ బహుత్ తేజీ సే ఏక్ గ్లోబల్ సిటీ బన్నే కీ ఓర్ బఢ్ రహా హై....యే తెలంగాణ కా గౌరవ్ హై.... (కరీంనగర్ చాలా వేగంగా ఒక గ్లోబల్ సిటీగా మారే దిశగా అడుగులు వేస్తోంది. ఇది తెలంగాణ కే గర్వకారణం.) అని నగర మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఋషి కేష్ లో జరిగిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 117 వ సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పై వ్యాఖ్యలు చేశారు. జూన్ 3 , నాలుగు తేదీల్లో ఋషికేష్ జరిగిన ఆల్ ఇండియా మేయర్స్ సమావేశాల్లో పాల్గొన్న కోలగాని శ్రీనివాస్ ముందుగా సమావేశంలో పాల్గొన్న ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి , రాష్ట్ర మంత్రులు , ఎంపీలు , సహచర మేయర్లు , అధికారులందరికీ నమస్కారాలు తెలియజేసి కరీంనగర్ స్మార్ట్ సిటీ , అర్బన్ డెవలప్మెంట్ గురించి హిందీలో తన ప్రసంగాన్ని కొనసాగించి అందర్నీ ఆకట్టుకున్నారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీ కా మతలబ్ సిర్ఫ్ టెక్నాలజీ నహీం, బల్కి లోగోం కీ జిందగీ కో ఆసాన్ బనానా హై....(స్మార్ట్ సిటీ అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదు, ప్రజల జీవితాలను సులభతరం చేయడం.)అని అన్నారు. కరీంనగర్, తెలంగాణలోని ఒక ముఖ్యమైన ,వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, దీనిని కేంద్ర ప్రభుత్వ 'స్మార్ట్ సిటీ మిషన్' కింద ఎంపిక చేశారన్నారు. కరీంనగర్‌ను ఒక ఆధునిక నగరంగా మార్చడానికి అనేక పెద్ద మార్పులుజరుగుతున్నాయన్నారు నగరంలో స్మార్ట్ రోడ్లు, మంచి ఫుట్‌పాత్‌లు , డ్రైనేజీలు , నగరం మొత్తంలో సీసీటీవీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రతను పెంచడానికి అనేక కార్యక్రమాలుజరుగుతున్నాయన్నారు. ప్రధానంగా కరీంనగర్‌లో స్వచ్ఛమైన నీరు, మంచి డ్రైనేజీ వ్యవస్థ , మెరుగైన రోడ్లు, అందమైన పార్కులను నిర్మించి ప్రజలకు ఒక మెరుగైన వాతావరణాన్ని అందించే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. అంత్ మే ఓర్ ఏక్ బాత్ గర్వ్ సే కహనా చాహేతూ ఇస్ మొకే పర్... "తెలంగాణ రాజ్య కే గఠన్ కే బాద్ పహలీ బార్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పర్ బిజెపి నే కబ్జా కియా ఔర్ మేయర్ కీ కుర్సీ హాసిల్ కీ. యహ్ తెలంగాణ బిజెపి కే లియే ఏక్ ఐతిహాసిక్ జీత్ జైసీ హై."చివరగా ఓ విషయాన్ని ఈ సందర్భంగా గర్వముగా చెప్పదలుచుకున్నా.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావనంతరం ప్రప్రదమంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను బిజెపి కైవసం చేసుకుంది..ఇది తెలంగాణలో నే బీజేపీకి ఒక చారిత్రక విజయం లాంటిది. అని జైహింద్ భారత్ మాతాకీ జై.. అని మేయర్ కోలగని శ్రీనివాస్ తన ప్రసంగాన్ని ఈ సందర్భంగా ముగించారు.

# గద్వాలలో కాంగ్రెస్ పాలనపై డీకే అరుణ ధ్వజం

ప్రజా సమస్యలపై పోరాటాలకు అండగా ఉంటానని హామీ



**గద్వాల జూన్ 04. (నేటి మనదేశమ్):** గద్వాల జిల్లా కేంద్రం ఎస్వీ ఈవెంట్ హాల్‌లో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ శిక్షణ సమావేశంలో మహబూబ్‌నగర్ ఎంపీ డికె అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను ఆమె సందర్శించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని ఆమె ఆరోపించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నప్పటికీ జూరాల సేఫ్టీ బ్రిడ్జి, ర్యాలంపాడు, గట్టు లిఫ్ట్ వంటి కీలక ప్రాజెక్టులు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కంటే ప్రచారానికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు.గద్వాలలో భూ కబ్జాలు, ఇసుక, మట్టి, బియ్యం అక్రమ వ్యాపారాలు పెరిగిపోయాయని, ఇంతటి అవినీతిని తాను ఎన్నడూ చూడలేదని డీకే అరుణ అన్నారు. ఎన్నికల్లో డబ్బులు పంచడమే అభివృద్ధిగా భావించే పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యేపై విమర్శలు గుప్పించారు.రైతు భరోసా పథకాన్ని తగ్గించి రైతులకు అన్యాయం చేశారని, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో కూడా పక్షపాతం చోటుచేసుకుంటోందని ఆరోపించారు. గద్వాల జిల్లాను ఏర్పాటు చేయడంలో తన పాత్ర ఉందని, జిల్లాకు మెడికల్ కాలేజీని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్న ఆమె, తెలంగాణలో బీజేపీకి అధికారం అప్పగించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ప్రజలు ప్రశ్నించినప్పుడే అవినీతికి అడ్డుకట్ట పడుతుందని, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, నిరుద్యోగం, మహిళల సమస్యల పరిష్కారం కోసం జరిగే ప్రతి ప్రజా ఉద్యమంలో తాను భాగస్వామి అవుతానని డీకే అరుణ స్పష్టం చేశారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి.కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ జూన్ 04 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" ద్వారానే పట్టణాల్లోని ప్రతీ వార్డు సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం పట్టణంలోని 45వ వార్డు భుక్తాపూర్ కాలనీలో నిర్వహించిన వార్డు సభకు మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీ,తాగునీరు,వీధి దీపాలు,అంతర్గత రహదారులు,పారిశుధ్య ,ప్లాస్టిక్ ను నిషేధించాలి.సమస్యలను త్వరితగతిన గుర్తించి,వాటి పరిష్కారానికి తగిన ప్రణాళికలతో నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.వార్డు ప్రజల అవసరాలకు అనుగుణంగా అధికారులు ప్రగతి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్,డీఈఓ మాధవి,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,వార్డ్ ప్రత్యేక అధికారి నిహారిక,వివిధ శాఖల జిల్లా అధికారులు,వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే వనపర్తిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి,పట్టణం జూన్ 04. (నేటి మనదేశమ్):** రాష్ట్రంలోనే వనపర్తిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు. గురువారం కర్రెమ్మ గుడి వద్ద నిర్వహించిన "ప్రజాపాలన 99 ప్రగతి ప్రణాళిక" వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాజకీయాల్లోకి ఆస్తులు కూడగట్టుకోవడానికి కాకుండా ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అధికారం ఉందనే అహంకారంతో పేదల భూములు, ప్రభుత్వ, దేవాదాయ, ట్రస్ట్ భూములను ఆక్రమించుకోవడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. ప్రజల ఆస్తులను కాపాడటం ప్రజాప్రతినిధుల బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో వనపర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలబెడతామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని, అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేందుకు తొలి సంతకం చేసినట్లు గుర్తు చేశారు. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు మహిళల ఉచిత ప్రయాణానికి రూ.30.29 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందన్నారు.ఆరోగ్య భీమా పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు, జిల్లాలో 30 వేల కొత్త తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులకు ఉచిత యూనిఫారాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు అందజేస్తోందన్నారు.జిల్లాలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.207 కోట్లతో 500 పడకల ఆసుపత్రి మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఐటీ టవర్, పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. పట్టణంలో రూ.70 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించగా, మరో రూ.30 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.త్వరలో మహిళలకు డీజిల్ బంక్ మంజూరు కానుందని, ఇప్పటికే 546 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. ప్లాట్లు లేని నిరుపేదలకు వెయ్యి ప్లాట్లు కేటాయించి, అందులో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఒక్క గుడిసె కూడా లేకుండా పక్కా ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షిత సమాజం

- తాడూర్ గ్రామ సభలో ఎస్పీ మహేష్ బి.గీతే పిలుపు




**రాజన్న సిరిసిల్ల, జూన్ 4: నేటి మన దేశమ్ ప్రతినిధి** ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షితమైన, శాంతియుతమైన సమాజ నిర్మాణం సాధ్యమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగాళ్లపల్లి మండలం తడూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులతో ముచ్చటించి పలు సూచనలు చేశారు.రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ, ప్రమాదాల నివారణకు ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనదారులు తమ రక్షణతో పాటు కుటుంబ క్షేమం కోసం హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. మైనర్ల డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.'ప్రతి అరైవ్--అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటైన గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు గ్రామాల్లోని బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి నివారణకు కృషి చేయాలని సూచించారు. రహదారి భద్రతకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని కోరారు.మహిళలు, యువతులు, విద్యార్థినులు షీటీమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. విద్యాసంస్థలు, కార్యాలయాలు లేదా ఇతర ప్రాంతాల్లో వేధింపులు ఎదురైతే నిర్భయంగా షీటీమ్‌ను సంప్రదించాలని తెలిపారు. భరోసా కేంద్రం ద్వారా న్యాయ, వైద్య సహాయం, మానసిక కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు పోలీసు శాఖకు సహకరించి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగేంద్రచారి, నాగేశ్వరరావు, ఉపేందర్ చారి, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

- హమాలీలు, వాహనాల సంఖ్య పెంచాలి

- కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశం



**రాజన్న సిరిసిల్ల, జూన్ 4: నేటి మన దేశమ్ ప్రతినిధి** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్తో కలిసి టెలికాన్ఫరెన్స్ ద్వారా పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, మెప్మా, రవాణా, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్ష బి నిర్వహించారు.జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల లభ్యత, గన్నీ సంచుల నిల్వలు, మూసివేసిన కేంద్రాల వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. అపరెల్ పార్క్, గోదాముల్లో నిల్వ ఉన్న ధాన్యం పరిమాణానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు.కొనుగోళ్ల ముగింపు దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను అవసరమైన ఇతర కేంద్రాలకు తరలించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ధాన్యం నిల్వలకు అనుగుణంగా రవాణా కాంట్రాక్టర్లు తగిన సంఖ్యలో వాహనాలు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్‌లోడింగ్ ప్రక్రియలను ప్రణాళికాబద్ధంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# నగునూరి రమేష్ చారికి విశ్వకర్మ లెజెండ్ అవార్డు -2026



**కరీంనగర్, జూన్4: నేటి మన దేశమ్ ప్రతినిధి** కరీంనగర్ చింతకుంట కి చెందిన నగునూరి రమేష్ చారీ కి విశ్వకర్మ లెజెండ్ అవార్డు -2026 దక్కింది.విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ దశాబ్ది ఉత్సవాలలో భాగంగాహైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రశీ లో నిర్వహించిన ప్రత్యేక ప్రోగ్రాంలో నగునూరి రమేష్ చారీ కి విశ్వకర్మ లెజెండ్ అవార్డు ను ప్రధానం చేశారు. విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాథుల పుష్ప గిరి , కమిటీ సభ్యులు, ముఖ్య అతిథులు గా విచ్చేసిన ఏసీపి, కిరణ్ కుమార్ , అడిషనల్ కలెక్టర్ వెంకటచారీ చేతుల మీదుగా నగునూరి రమేష్ చారి ఈ పురస్కారం అందుకున్నారు. ఈ అవార్డు దక్కిన సందర్భంగా రమేష్ చారి విశ్వకర్మ లెజెండ్ అవార్డు రావడం గర్వంగా, సంతోషం గా ఉందన్నారు. "భారతదేశం లోనే కరీంనగర్ సిల్వర్ పిలిగ్రీ హ్యాండీక్రఫ్ట్ కళకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ దిశలోనే ఈ కళ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తించి , ప్రోత్సహించారన్నారు. ఈ అవార్డు తన పట్ల మరింత బాధ్యతను పెంచిందని , విశ్వకర్మల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# అగ్నిప్రమాదంలో రెండు ఇళ్లు దగ్దం..



**కొమురం ఆసిఫాబాద్,జూన్ 04 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** విద్యుత్,షార్ట్ సర్క్యూట్ తో జిల్లా కేంద్రంలోని దస్నాపూర్‌లో రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో రెండు ఇళ్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో బాధిత కుటుంబాలు తీవ్ర నష్టపోయాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించి భరోసా ఇచ్చారు. తక్షణ సహాయం కింద సరుకులు, బట్టలు, రూ.20 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయ సహకారాలు త్వరగా అందేలా అధికారులకు సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, సింగిల్ విండో చైర్మన్ అలీ భాయ్, మున్సిపల్ కౌన్సిలర్లు సలాం, బాలకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు మార్సుకోల సరస్వతి, అధ్యక్షుడు జబోరే రవీందర్, టౌన్ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా, దూడల అశోక్, సాయి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని సందర్శించిన డిహెచ్ఎంఓ



**శంకరపట్నం మే 04 నేటి మన దేశమ్:** జిల్లాలోని శంకరపట్నం మండలం రాజాపూర్ లో గురువారం మండల వైద్య అధికారులు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ వైద్య శిబిరాన్ని సందర్శించారు.గతంలో నమోదై తగ్గుముఖం పడుతున్న హెపటైటిస్-ఏ వ్యాధిగ్రస్తుల రక్త నమూనాలను,నీటి వనరుల నమూనాలను పరిశీలించారు.గ్రామంలో పలు వార్డులను సందర్శించి గ్రామ ప్రజలతో మమేకమై నేరుగా మాట్లాడి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు.రాబోయే వర్షాకాలంలో ప్రబలే వ్యాధులపై ముందస్తుగా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంకటి రవి ,హుజురాబాద్ ఇంచార్జ్ డిప్యూటీ డిహెచ్ఎంఓ డాక్టర్ శ్రావణ్,జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉషశ్రీ,మలేరియా విభాగం అధికారులు రాజేందర్,రాజు,హెల్త్ సూపర్వైజర్ అనిల్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూన్ 4, నేటి మనదేశమ్:** ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం, మొక్కజొన్నల దిగుమతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యంతో పాటు గోదాములకు వచ్చిన మొక్కజొన్నలను దిగుమతి చేసి నిల్వ చేయాలని నిర్వాహకులకు సూచించారు. హమాలీల పులి వేతనం చెల్లింపులపై పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ తో మాట్లాడి సకాలంలో కూలి డబ్బులు చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com